



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 07, ఫిబ్రవరి 2026


## ప్రమాదం ముసుగులో హత్య?

- భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన
- అక్రమ సంబంధం నేపథ్యంలో కుమారుడిని హతమార్చారన్న తల్లి ఆరోపణ
- నిందితులను అరెస్ట్ చేసి న్యాయం చేయాలని డిమాండ్



2 లో..

అశ్వాపురం: (సూర్య మేజర్ న్యూస్)-మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకున్న శంకర్ మృతి ఘటన తీవ్ర సంచలనం రేపుతోంది. మొదట రోడ్డు ప్రమాదంగా ప్రచారం జరిగిన ఈ ఘటనపై ఇప్పుడు హత్య ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## కాంగ్రెస్ అభ్యర్థులను
# ఆశీర్వదించండి

- ఇల్లందు పట్టణాన్ని సస్యశ్యామలం చేస్తా
- జీవో నెం. 76 ద్వారా ఇండ్లను క్రమబద్ధీకరిస్తా
- మరో మూడు విడతలు ఇందిరమ్మ ఇల్లు
- త్వరలో పూసపల్లి ఓసిని ప్రారంభిస్తాం
- ఇల్లందు కార్నర్ మీటింగ్ లో మంత్రి పొంగులేటి





2 లో..

ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) -ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదిస్తే ఇల్లందు పట్టణాన్ని సస్యశ్యామలం చేస్తానని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జగదాంబ సెంటర్లో జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడారు. ఇల్లందులో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి పేద ఆడబిడ్డలకు ఇండ్లు కట్టిస్తామని, కుల సంఘాలకు భవనాలను నిర్మిస్తామని, 76 జీవో ను పునరుద్ధరించి నివాస గృహాలను క్రమబద్ధీకరిస్తామని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల రాజీవ్ గృహకల్ప బిల్డింగ్ లో ఉన్న ఫ్లాట్ లను పేదలకు పంచుతామని అన్నారు. 20 వార్డులో గల ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఉపయోగించుకుంటామని, గోవింద్ సెంటర్లో ముస్లిం సోదరీ సోదరీమణుల వివాహాల కోసం షాది ఖానా నిర్మిస్తామని అన్నారు.



## అక్రిడిటేషన్ కార్డుల జారీకి
## ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి

2 లో..

ఖమ్మం, సూర్య బ్యూరో
సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

## ఉన్నతస్థాయికి ఎదిగి
## సమాజానికి సేవచేయాలి

కొంగరవెంకటేశ్వరరావు, మోదుగువేలాద్రి



2 లో..

సూర్య
శనివారం 07, ఫిబ్రవరి 2026

# అవకాశం ఇవ్వండి.

# 17వ డివిజన్ అభివృద్ధి నా భాద్యత

- ప్రజలకు సేవ చేయడమే మా కుటుంబ "లక్ష్యం"
- కాంగ్రెస్ పార్టీ 17వ డివిజన్ అభ్యర్థి "దాట్ల సందీప్"
- ప్రచారం లో పాల్గొన్న ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) -కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి దాట్ల సందీప్ కుమార్ "హస్తం గుర్తు" పై పోటీలో నిలిచారు. శుక్రవారం జిల్లా ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఇంటింటికి తిరిగి చేతిగుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థులకంటే ప్రచారంలో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఈ సందర్భంగా 17వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దాట్ల సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పెద్దల సహకారం, జిల్లా మంత్రుల అండదండలు, డివిజన్ ప్రజల ఆశీస్సులతో విజయం దిశగా ముందుకు వెళు న్నామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కార్పొరేషన్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని అయిన తనను గెలిపిస్తే 17వ డివిజన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి దోహద పడుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలైన మహిళలకు ఆర్టీసిలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలెండర్ ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, రూ.10లక్షల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అందుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని, సిసిరోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డివిజన్ ప్రజలకు తమ కుటుంబం సుపరిచితమేనేని, 80 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన తమ కుటుంబం, మూడు తరాలుగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంతున్నామన్నారు. నేరుగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే పోటీ చేస్తున్నానన్నారు. ఈ నెల 11న జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో "హస్తం గుర్తు"పై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ పార్టీ అభ్యర్థి "సుధాకర్"

- ప్రజా శ్రేయస్సే మా ధ్యేయం
- 14 వ డివిజన్ అభివృద్ధి సీపీఐ తోనే సాధ్యం





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 14వ డివిజన్ సీపీఐ పార్టీ అభ్యర్థి సుధాకర్ విజయాన్ని కాంక్షిస్తూ ముఖ్య కార్యకర్తలతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ... ప్రజాబలం, ధనబలం మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజల అశీస్సులతో పోటీ చేస్తున్నానని, తన గుర్తు ఐన కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కొత్తగూడెం కార్పొరేషన్ 14 వ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలంటే సీపీఐ పార్టీ అభ్యర్థి ఐన తనను గెలిపించాలని, అవకాశం ఇస్తే. అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేసారు. సీపీఐ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థుల కంటే ప్రచారంలో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ప్రజలకు సేవ చేయటానికి అవకాశం ఇవ్వండి ఆదరించండి. అభివృద్ధిని మీ ముందుంచుతా అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు సుధాకర్ తెలిపారు. రాజకీయ రంగంలోనూ, సేవారంగం లోను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నా సుధాకర్ విజయం తథ్యమని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి - వనితా క్రౌన్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక శ్రీమంత వేడుకలు

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్ ) వాసవి, వనితా క్రౌన్ ఆధ్వర్యంలో స్థానిక 15వ వార్డు వెంగల రావు కాలనీలోని అంగన్వాడీ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంత వేడుకల అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాతృత్వాన్ని గౌరవించే సంప్రదాయానికి ప్రతీకగా వనితా క్రౌన్ సభ్యులు గర్భిణీలకు చీరలు, గాజులు, స్వీట్లు, పండ్లు, పువ్వులతో వడినింపి ఆత్మీయ వాతావరణంలో శ్రీమంత వేడుకలను ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ మరియు అంగన్వాడీ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మతభేదాలకు అతీతంగా ఒక ముస్లిం గర్భిణీ మహిళ కూడా పాల్గొనడం విశేషంగా నిలిచింది. సర్వమత సమానత్వం, సామాజిక సమైక్యతకు లివాసవి క్లబ్ వనితా క్రౌన్ మరోసారి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రోహిణి హాజరై గర్భిణీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనితా క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, ప్రధాన కార్యదర్శి రాచర్ల వాణి, కోశాధికారి సముద్రాల ఉషారాణి, అంగన్వాడీ టీచర్లు శారద, ఆయా రజిత, చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీలు, స్థానిక మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న విద్యావంతురాలు "మద్దెల హరిత"

- 27వ డివిజన్ అభివృద్ధి సీపీఐ తోనే సాధ్యం
- ప్రచారంలో పాల్గొన్న మాజీ దుర్గారాసి లక్ష్మి, వెంకన్న





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) -కొత్తగూడెం కార్పొరేషన్, 27వ డివిజన్లో సీపీఐ అద్వర్యంలో తెలుగుదేశం, సీపీఐ పార్టీల మద్దతుతో కార్పొరేటర్ అభ్యర్థి మద్దెల హరిత విజయన్ని కాంక్షిస్తూ శు క్రవారం ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్కు ఇన్చార్జ్గా ఉన్న మాజీ ఎంపీపీ దుర్గారాసి లక్ష్మి, సీపీఐ పార్టీ జిల్లా పొలిట్ బ్యూరో సభ్యుడు దుర్గారాసి వెంకన్న ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ అభ్యర్థి మద్దెల హరితను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మహిళలు, యువత, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, సీరియల్ నంబర్ 3, కంకి--కొడవలి గుర్తుకే మన ఓటు అంటూ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. విద్యావంతురాలు అయినటువంటి సిపిఐ పార్టీ అభ్యర్థి మద్దెల హరిత గెలిపించుటకు మహిళలు ఉత్సాహంగా ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఓటర్లు సైతం విద్యావంతురాలు అయినటువంటి మద్దెల హరిత కు ఓటు వేసేందుకు, 27 వ డివిజన్ మరింత అభివృద్ధి పరచడంలో తోడ్పడుతుందని, ప్రచారంలో సైతం స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, గౌరిష్, అనిల్, రాజేష్, ఉపసర్పంచ్ పొలమూరి శ్రీనివాస్, వార్డు మెంబర్లు జోగ విశ్వేశ్వరరావు, బొంకూరి క్రాంతి కుమార్, మైనార్టీ నాయకులు ఇమ్రాన్, లక్కీ, డింపు, నరేష్, అమ్ములు, గొర్రె శ్రీను, తోట ప్రసాద్, తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు..

## అందుబాటులో ఉంటా.. సేవ చేస్తా...ఆదరించండి.

- 17వ డివిజన్ సమస్యల పరిష్కారమే నా ఏకైక అజెండా...మోరె రూప



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) :-17వ డివిజన్ అభివృద్ధి, ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పం తో ఇండిపెండెంట్ అభ్యర్థి గా "ఏసీ గుర్తు" పై పోటి చేస్తు... గెలుపే లక్ష్యంగా, మొక్కవోని విశ్వాసం తో, ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్నట్లు "మోరె రూప" ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం "ఏసీ" గుర్తుపై ఓటు వేసి తనకు భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, ఫిన్షన్లు, ఇతరత్రా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విన్నారు. వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యం మని, 17వ డివిజన్ అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు శ్రామిస్తానని స్పష్టం చేశారు. స్థానికంగా ఉంటూ..ప్రజల సమస్యలు తమసమస్యలు గా భావించి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే తమ కుటుంబాన్ని గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా "ఏసీ గుర్తు" పై ఓటు వేయాలని నినాదాలు చేస్తూ ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# గెలుపు దిశగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "శాంతదేవి"

**- పార్టీ అండదండలు, ప్రజల ఆశీస్సులతో అడుగులు**
**- అభివృద్దే మా లక్ష్యం.. సేవే మా మార్గం...**
**- కాంగ్రెస్ పార్టీ 16వ డివిజన్ అభ్యర్థి "శాంతదేవి"**




కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) -కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిగా శాంతాదేవి (కన్నక్క) ఎన్నికల బరిలో నిలిచారు. శుక్రవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, డివిజన్ అభివృద్ధికి తాను అమలు చేయబోయే విధి విధానాలును ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో ప్రత్యర్థుల కంటే ముందంజలో ఉన్నారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పెద్దల సహకారం, జిల్లా మంత్రుల అండదండలు, డివిజన్ ప్రజల ఆశీస్సులతో విజయం దిశగా ముందుకు వెళు తున్నామని శాంత కుమారి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కార్పోరేషన్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని అయిన తనను గెలిపిస్తే 16వ డివిజన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలైన ప్రతి మహిళలకు ఆర్టీసిలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలెండర్ ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, రూ.10లక్షల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అందుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని, సిసిరోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డివిజన్ ప్రజలకు తమ కుటుంబం సుపరిచితమేనేని, దైవ మార్గమైన, సేవా మార్గమైనా తాము నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. నేరుగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే పోటీ చేస్తున్నానన్నారు. ఈ నెల 11న జ రిగే కార్పోరేషన్ ఎన్నికల్లో "హస్తం గుర్తు"పై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రజల కోసం ప్రగతి కోసం సార్వత్రిక సమ్మె

**-సిఐటియు జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి..**
**-పట్టణ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె విస్తృత ప్రచారం..**



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ ):- కార్మికులు స్వేచ్ఛగా తమ హక్కులను కాపాడుకుంటూ బాగుంటేనే దేశం బాగుంటుందని కార్మికుల శ్రమిస్తేనే దేశ ప్రగతి ముందుకెళ్తుందని అటువంటి కార్మికులను వంచించే మోడీ సర్కార్ కి బుద్ధి చెప్పేందుకే ఈ నెల 12వ తారీకున జరిగే సార్వత్రిక సమ్మె లో ప్రజల సైతం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎం బి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. శు క్రవారం సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె విజయవంతానికై విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి స్వాశుద్ధ కార్మికుల వద్ద జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు మోపుతున్న నూతన విద్యుత్ బిల్లును రద్దు చేయాలని నూతన విత్తన చట్టాన్ని సైతం రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను మార్చుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పాటు వెట్టి చాకిరి చేపించుకుందామని చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికులు ఐక్యంగా నిలబడి ఎదుర్కోవాలని కోరారు. ఈ నెల 12 తారీఖున జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతానికై పట్టణ వ్యాప్తంగా కార్మికులు వ్యవసాయ కార్మికులు సామాన్య ప్రజలు సైతం విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని 12 తారీఖు ఉదయం జరిగే కార్మిక ప్రదర్శనలో ప్రతి కార్మికుడు పాల్గొని ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈస్ కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు కొలగాని రమేష్ పట్ట నాయకులు ఎస్ అజయ్ కుమార్ రమాదేవి గీత శోభ లక్ష్మి వెంకటేశ్వర్లు రాంబాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాలయ వార్షికోత్సవం

**-వైభవంగా రుద్ర హోమం- శాంతి కళ్యాణం**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. వార్షికోత్సవం సందర్భంగా రుద్ర హోమం, శాంతి కళ్యాణం భక్తిశ్రద్ధలతో వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు దంపతులు, పాలక మండల సభ్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించిన సర్పంచ్ నరసింహారావు అశ్వాపురం మండలంలోని మల్లెమడుగు అంగన్వాడీ కేంద్రం--1లో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మచ్చా నరసింహారావు ఏడుగురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. చిన్నారుల విద్యాభ్యాసం విజయవంతంగా కొనసాగాలని కాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ధనలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త రెడ్డి అరుణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్యాంసుందర్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 6వ వార్డులో బిజెపి అభ్యర్థి నాయని హైమావతి ముమ్మర ప్రచారం




ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) - ఇల్లందు మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు కౌన్సిలర్ గా బిజెపి అభ్యర్థి నాయని హైమావతి ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి వార్డు ప్రజలు ఓటు వేయాలని కోరుతున్నారు. ఆరో వార్డులో మౌలిక సౌకర్యాల ను మెరుగుపరిచే విధంగా తాను కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికల్లో వార్డు ప్రజలు తనను ఆశీర్వదించాలని, ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా వార్డు పరిపాలన నిర్వహిస్తారని తెలిపారు. ప్రతిరోజు చెత్త బండి ఇంటి ముందుకు వచ్చి చెత్త తీసుకుపోయే విధంగా చర్యలు తీసుకుంటారని, కాలువల శుభ్రత, కోతులు, కుక్కల పట్టి వేసి ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా చూస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ హైమావతి ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఆమె వెంట బిజెపి ఇల్లందు నియోజకవర్గ నాయకులు బాలగాని గోపికృష్ణ, బిఎమ్ఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయిని సైదులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 13వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి సారయ్య (సారిక) విస్తృత ప్రచారం

**- అమ్మవారి ఆశీస్సులతో గెలుపు తథ్యమన్న సారిక**

ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) -స్థానిక 13 వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దండు సారయ్య (సారిక) వార్డులో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డులోని ప్రతి గడప గడప కు తిరుగుతూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. అమ్మవారి కటాక్షాలు తనపై ఉన్నాయని, తప్పనిసరిగా తనదే విజయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వార్డులోని ప్రజల సైతం సారయ్య గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా వార్డు ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగిన సారయ్య ను వార్డు కౌన్సిలర్ గా చేయాలన్న దృఢ సంకల్పంతో మహిళలు, యువకులు విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. సారయ్య గెలిస్తే ప్రజల మధ్యనే ఉంటూ తమకున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్న నమ్మకం తమలో ఉందని వార్డు ప్రజలు వాపోతున్నారు. దైవంశ సంభూతుడైన సారయ్య ను ప్రతిరోజు వందల మంది భక్తులు ఆయన నివాస గృహంలో కలిసి దీవెనార్తులను తీసుకుంటుంటారు. ఈ నేపథ్యంలో సారయ్య 13వ వార్డు నుండి గెలిపిస్తే ముక్కోటి దేవతల కరుణాకటాక్షాలు వార్డులోని ప్రతి ఒక్కరిపై ఉంటాయని నమ్ముతున్నారు. కాగా ఇటీవల సారయ్య శివశక్తి ఆధ్వర్యంలో 13వ వార్డు నందు నిర్వహించిన సమ్మక్క - సారలమ్మ గద్దెల ప్రారంభోత్సవం, 18 శక్తి పీఠాల ఏర్పాటు కార్యక్రమం విజయవంతమైంది. వేలాది సంఖ్యలో భక్తులు శక్తిపీఠాల వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడం తో సారయ్య పేరు ప్రతిష్టలు తారాస్థాయికి చేరాయి.



# TMRIES మైనారిటీ జూజు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

**-సింగరేణి ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా..**

**-ఈ నేల 8 తేదీతో ముగియనున్న గడువు..**

**-ఫిబ్రవరి 14 న ప్రవేశ పరీక్ష**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 6ఊసింగరేణి మండలం తెలంగాణ రాష్ట వ్యాప్తంగా గల తెలంగాణ మైనారిటీ గురుకులాలలోని సిఓఈ సెంటర్ ఆఫ్ ఎక్స లన్సీ లను రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు) శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గల 17 సీఓఈ కళాశాలల్లో ఎంపీసీ,బీ.పీసీ,సీఈసీ, ఎంఈసీ గ్రూపులు ఉన్నాయి అని గత ఏడాది జరిగిన ప్రవేశ పరీక్షలో యంబీబీఎస్, బీ డీఎస్ 39 సీట్లు, ఐఐటీల లో 38 సీట్లు, ఆఫ్సెట్ లో 1417 సీట్లు కన్వీనర్ కోటాలో ఉచితంగా పొందడం జరిగిందని అన్నారు,కార్పొరేట్ కళాశాలకు ధీటుగా నిష్ణాతులైన సిబ్బందితో విద్యాబోధన జరుపుగుతున్న ఈ యొక్క కళాశాలల్లో ప్రవేశం పొందేందుకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేట్, ఎయిడెడ్ మరియు మైనారిటీ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న మైనారిటీ,నాన్ మైనారిటీ విద్యార్థులు తమ వివరాలను tmreis.telangana.gov.in వెబ్సైట్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని అని,అదే విధంగా ఈ నెల 14 తేదీన ఉమ్మడి జిల్లాలలో నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు.ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.ఇతర సమాచారం కొరకు 9000255330 నంబరు కు సంప్రదించాలి అని కోరారు.

# రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు విప్పలమడక సర్పంచ్ ఎంపిక

**- ఉత్తర్వులు మంజూరు చేసిన డిపిఓ**

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**



హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ భవన్ లో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహిళా గ్రామ పంచాయితీ సర్పంచ్ల శిక్షణా తరగతులకు వైరా మండలంలోని విప్పలమడక గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణిని జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ఎంపిక చేశారు. ప్రతి జిల్లా నుంచి నలుగురు మహిళా సర్పంచులను ఈ శిక్షణా తరగతులకు ఆహ్వానం అందిస్తున్నారు. అందులో భాగంగా గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న విప్పలమడక సర్పంచిని ఈ శిక్షణ తరగతులు కు ఎంపిక చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి టి.రాంబాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక పాలనలో మహిళా సాధికారత అనే అంశంపై ఐదు రోజులపాటు శిక్షణను ఇవ్వనున్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం మండలంలోని జీకే బంజర సర్పంచ్ ఎం.జ్యోతి, చింతగుర్తి టీ. ప్రియాంక, కొణిజర్ల మండలం మేకాలకుంట గ్రామ సర్పంచ్ బి.అనితలను ఈ తరగతులకు ఎంపిక చేశారు.

# ఎస్.ఎఫ్.ఐ. పదవ తరగతి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయండి

**- ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి**

**- విద్యార్థులకు పరీక్షల పైన ఉన్న భయాన్ని పోగొట్టడం కోసం టాలెంట్ టెస్ట్**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10 11 వ తేదీలలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణను నగర కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రమణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నామని విద్యార్థులకు ఉపయోగపడేటువంటి సిలబస్ తో పరీక్షల పైన ఉన్న భయాన్ని పోగొట్టడం కోసం పోరాటాల్లోనే కాదు విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించడంలో కూడా ఎస్ఎఫ్ఐ ముందుంటుందని తెలియజేశారు. అంతేకాకుండా ఎస్ఎఫ్ఐ నిర్వహించే ఈ టాలెంట్ టెస్ట్ లో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని టాలెంట్ టెస్ట్ రాసి విజయవంతం చేయాలని తెలియజేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు ఖమ్మం నగర అధ్యక్షులు త్రినాథ్ జిల్లా కమిటీ సభ్యులు సింధు నాయకులు లోకేష్, రమణ, లోహిత్ కుమార్, అశోక్, సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మేచర్లకు రోజు రోజుకు పెరుగుతున్న ఓటర్లలో జోష్

**-మీ దీవెనలు నాపై ఉండాలి**

**-స్వతంత్ర అభ్యర్థి మేడ్చెర్ల నాగరాజు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్**



**పిబ్రవరి 6 :** మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పీ క్రాస్ రోడ్డు లో నివాసం ఉంటున్న విద్యావంతుడు యువకుడు అయినటువంటి మేచర్ల నాగరాజు ఎన్నికల పర్యటనలో భాగంగా 4వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గా బరిలో నిలిచిన విషయం తెలిసిందే ఖాన్ ఖాన్ పేట డబుల్ బెడ్ రూంలలో నివాసం ఉంటున్నన్నటువంటి ఓటర్లను ఏ సీ గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేసి నన్ను మీ బిడ్డగా దీవించాలని ఆయన ఓటర్లను కోరారు ఎన్ని రాజకీయ ఒత్తిడులకు తల వంచకుండా మీకు సేవ చేద్దామనే సంకల్పముతో ఈ ఎన్నికల బరిలో నిలవడం జరిగిందని రాజు అన్నారు అంతే కాకుండా రోజు రోజుకు ఎన్నికల ప్రచారం లో భాగంగా జోష్ నింపుతున్నారు ఇక పోతే ఈ విజయం ఎవరిని వరుస్తుందో వేసి చూడాల్సిందే

# సమాజమే ఆవిష్కరించబడాలి

**- క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఆర్.పి.వి ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ**





**ఖమ్మంటౌన్ సూర్య న్యూస్**

మూర్ఖత్వపు పరిమళాలు వెదజల్లబ డుతున్న ఈ కాలంలో సమాజమే ఆవిష్కరించబడాల్సిన అవసరం ఉందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్.పి.వి) ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. శుక్రవారం నిజాంపేటలో క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంపై ఉద్దేశపూర్వక దాడులు జరిగినప్పుడు ఆ సమాజంలోని సభ్యులు ప్రతిఘటించకపోతే కాలక్రమేణా అదే సమాజం అంతమైపోతుందని హెచ్చరించారు. అందుకే రాజ్యాంగ విలువల ఆధారంగా సమాజం మళ్లీ ఆవిష్కరించ బడాలని పిలుపుని చ్చారు.సమాజం మారాలంటే ముందుగా మన ఆలోచనలు మారాలని, మార్పు చట్టాలతో కంటే చైతన్యంతోనే వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, అసమానతలను ఖండించే స్వరం, మానవత్వాన్ని నిలబెట్టే సంకల్పం ప్రతి ఒక్కరిలో వెలిగినప్పుడే నిజమైన పరివర్తన మొదలవుతుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదని; గౌరవం, సమానత్వం, అవకాశాల సమన్వయమే సార్థక అభివృద్ధి అని పేర్కొన్నారు.విద్య, ఆరోగ్యం, ఉపాధి-ఈ మూడింటిపై సమాజం సమానంగా నిలబడినప్పుడే ప్రజాస్వామ్యానికి ప్రాణమైన ఐక్యత బలపడుతుందని సాదిక్ అలీ అన్నారు. నిన్నటి తప్పులను సరిదిద్దుకుంటూ, నేటి బాధ్యతను స్వీకరిస్తూ, రేపటి తరాలకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. వ్యక్తి మారితే కుటుంబం, కుటుంబం మారితే గ్రామం, గ్రామం మారితే దేశం-అలా మార్పు చక్రం తిరగాలన్నారు. అందుకే 'సమాజమే ఆవిష్కరిం చబడాలి' అన్న సందేశాన్ని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆర్ పి వి నిజాంపేట విభాగానికి చెందిన నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నిజాంపేట అధ్యక్షులు డా. ఖిజరుల్లా, కార్యదర్శి మొహమ్మద్ అహ్మద్ (మున్నా), సలహాదారు హబీబ్, మాజీ కార్పొరేటర్ మజీద్, డా. ఫయాజ్, రజీయుద్దీన్, జహూర్, మౌలాలి, మహబూబ్, ముజఫ్ఫర్, మహబూబ్ అలీ, అబ్దుల్ నబీ, షఫీక్, ఇల్లియాస్, ఇమామ్, ఆజం తదితరులు పాల్గొన్నారు. సమాజంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఆర్ పి వి పాత్ర కీలకమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని వారు ఆకాంక్షించారు.

# విజ్ఞాన్ పాఠశాలలో చదరంగం క్లాసులు ప్రారంభం

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**



ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లలు ఎక్కువగా మొబైల్స్ ఫోన్లుకి పరిమితం అవుతున్నారు. ప్రతి చిన్న విషయానికి కూడా మొబైల్ ఫోన్ ద్వారా చిటికెలో కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటున్నారు. పిల్లలు ఎటువంటి ఆలోచన చేయకుండా పిల్లలు మైండ్ కి పని పెట్టకుండా ప్రతి విషయానికి మొబైల్ ఫోన్లు వాడుతున్నారు. పిల్లలు మేధస్సు పెంచడానికి విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యులు జయప్రకాష్ తన పాఠశాలలోనే చదరంగం క్లాసులను ప్రారంభించారు.ఈ చదరంగ క్లాసులు నేర్పించడానికి నేషనల్ చెస్ కోచ్ గోపికృష్ణ నీ నియమించారు. అనంతరం ప్రిన్సిపల్ జయప్రకాష్ మాట్లాడుతూ పిల్లలు వారి స్వంత వ్యూహాలను మరియుభయం లేకుండా కొత్త ఎత్తుగడలను వేసుకుంటూ ఆత్మవిశ్వాసాన్ని ఎంచుకుంటూ ఉత్సాహభరితంగా ఉండే ఆట చదరంగం అని అన్నారు..

# 15 వార్డులో మాత్రమే సిపిఐ పోటీ చేస్తుంది

-మిగతా వార్డులలో బిఆర్ఎస్ సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

-బిఆర్ఎస్, సిపిఎం ,సిపిఐ కూటమి ఏర్పాటు

సరికొత్త నాందీ కి పూనాది

-సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు



**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**

వైరా ఖమ్మం జిల్లాలో ఒక రాజకీయ కేంద్రం ఇక్కడ చైతన్యవంతమైన ప్రజలు ఉన్నారు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగా మేమంతా అన్నారు శుక్రవారం పోయిరా మున్సిపాలిటీలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు సిపిఐ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ తో కలిసి 6 వార్డు సిపిఎం కౌన్సిలర్ అభ్యర్థిని మాదినేని రజిని ,5 వార్డు లో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి ని,12 వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత ను గెలిపించాలని భాగం ఏ మంత్రం అన్నారు, సందర్భంగా వైరా గాంధీ చెవులు జరిగిన కుడలి సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఐ సిపిఎం ఒక రాజకీయ వాడవడికి నాంది పలికాయి. వైరా మున్సిపాలిటీలో 15వ వార్డులో మాత్రమే సిపిఐ పోటీ చేస్తుంది మిగతా 19 వార్డులలో బిఆర్ఎస్ సీపీఎం అభ్యర్థులు పోటీలో ఉన్నారు, సిపిఎం పార్టీ సుత్తి కొడవలి గుర్తుకు, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని హేమంతరావు తెలిపారు. మున్సిపాలిటీలోని సిపిఐ శ్రేణులు అందరూ 15వ వార్డులో కంకి కొడవలి గుర్తుకి, మిగతా అన్ని వార్డులలో బిఆర్ఎస్ కారు గుర్తుకి ,సిపిఎం సుత్తి కొండవాలి నక్షత్రం గుర్తుకి ఓటు వేయాలి అని కోరారు. వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు రాబోయే రోజుల్లో రాజకీయాల్లో సరికొత్త మార్పు తీసుకురాబోతుంది .వైరా ప్రాంతం అంటే స్వర్గీయ అమరజీవి బోడెపుడి వెంకటేశ్వరరావు లాంటి మహానుభావులు గుర్తొస్తారు. అలాంటి మహానుభావుల ఆశయాలను మనం బతికించుకోవాలి అంటే వైరా మున్సిపాలిటీ చైర్పర్సన్ అభ్యర్థిగా కట్టా స్వరూప రాణి ని ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరూ కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా అందరూ సమన్వయంతో ముందుకు పోయి కూటమిని విజయ బాటలో నడిపించాలని భాగం హేమంతరావు మంత్రం కోరారు.

# మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

## - కేసీఆర్ నాయకత్వంలోనే కల్లూరుకు సమగ్ర అభివృద్ధి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ పిబ్రవరి 6 :**

మున్సిపాలిటీ రాజకీయ రంగంలో కీలక మలుపు తిరుగుతోంది. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే అభ్యర్థి గా బలమైన మద్దతుతో ముందుకు వస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెడకంటి విజయం దిశగా దూసుకు పోతున్నారు. ముఖ్యంగా 18వ వార్డులో సీపియం పార్టీ బలపరచడంతో బిఆర్ఎస్ పార్టీ కి విస్తృత ప్రజా మద్దతు లభించడం విశేషంగా మారింది.బిఆర్ఎస్ పార్టీ అంటే కేవలం రాజకీయ శక్తి మాత్రమే కాదు, అది అభివృద్ధికి ప్రతీక. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన కేసిఆర్ నాయకత్వంలో చేపట్టిన అనేక సంక్షేమ, మౌలిక వసతుల కార్యక్రమాలు ప్రజలకు నేరుగా లాభం చేకూర్చాయి.కేసీఆర్ ను ఆదర్శంగా తీసుకుని కల్లూరును అభివృద్ధి పదంలో పరుగులు పెట్టించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకత్వం ముందుకు సాగుతోంది.ప్రస్తుత ఎన్నికల హామీలను పరిశీలిస్తే అవి కేవలం మాటలకే పరిమితం కావు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి రూపు రేఖలుగా కనిపిస్తున్నాయి.ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం, అవసరాన్ని బట్టి సీసీ, బీటీ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యాల మెరుగుదల, నిరుద్యోగ యువత కోసం మున్సిపాలిటీ కార్యాలయంలో చిన్న లైబ్రరీ ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలు అందుబాటు, మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి స్వయం ఉపాధి అవకాశాలు ఇవి అన్నీ కల్లూరు మున్సిపాలిటీని కేవలం పరిపాలనా కేంద్రంగా కాకుండా అభివృద్ధి హబ్‌గా మార్చే దిశగా అడుగులుగా నిలుస్తాయి.ఈ ప్రణాళికలకు రాజకీయ బలం చేకూర్చేది భారత్ రాష్ట్ర సమితి పార్టీ నిర్మించిన పరిపాలనా అనుభవం. రాష్ట్ర స్థాయిలో విజయవంతంగా అమలు చేసిన అభివృద్ధి నమూనానే ఇప్పుడు మున్సిపాలిటీ స్థాయిలోనూ ప్రజలకు అందించాలన్నదే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం.

ఈ ఎన్నికలు కేవలం అభ్యర్థి ఎంపికకే కాదు, కల్లూరు భవిష్యత్తు దిశ నిర్ణయించే ఘట్టంగా మారాయి. ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, ప్రణాళికలతో ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ పార్టీ జట్టు ఈసారి మున్సిపాలిటీ పై జెండా ఎగరవేయడం ఖాయమనే నమ్మకం రోజురోజుకీ బలపడుతోంది.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం..

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైటÙhttp://ipr.telangana.gov.ఱఅ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం వైరా మున్సిపాలిటీలో జిల్లా అధ్యక్షులు

**నూతి సత్యనారాయణ ఆద్వర్యంలో విస్తృత ప్రచారం**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్య ంలో వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపును కాక్షిస్తూ జిల్లా ఐ యన్ టి యు సి అద్యక్షులు అధ్యక్షులు కొత్తా సీతారాములు , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా కె కె సి అద్యక్షులు విప్లవ కుమార్,ఖమ్మం నగర ఐ యన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్ నాయుడు,సైదులు ,మున్నా లతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, గత పదేళ్లు పాలించిన బి ఆర్ ఎస్ సామాన్యునికి చేసింది ఏమీలేదని మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి తర్వాత ప్రభుత్వం ప్రజా పాలన గావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రి వర్గ సహచరులతో కలిసి రాష్ట్రం ప్రగతి బాటలో నడుస్తున్నదని అన్నారు. గత పాలకులు వరివేస్తే ఊరేనని భయపెట్టారని, వైరా రిజర్వాయర్ కు సీతమ్మ సాగర్ లింక్ కెనాల్ ద్వారా నీటిని తరిస్తున్నామని, వరి క్వింటాలుకు 500 బోనస్ ఇచ్చి రైతులను ఆర్థికంగా ఆదుకొంటున్నారని, ఏర్పాటు చేస్తున్నారని,పేదలకు రేషన్ కార్డులు తద్వారా సన్న బియ్యం పంపిణీ,మహిళలకు వడ్డీలేని రుణాలు అనేక అభివృద్ధి పనులను చేస్తున్నారని, అదే విధంగా మున్సిపాల్టీల అభివృద్ధికి పాటు పడుతున్నారని అన్నారు. పదేళ్లు మంత్రిగా ఉండి చేసింది ఏమీలేదని అటువంటి వారు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని ఎద్దేవా చేశారు.ప్రజలు విజ్ఞులు అని, అభివృద్ధి కొనసాగాలని అందుకు ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు కొంటేముక్కల నాగేశ్వరరావు, కొంగర సంగయ్య,రాములు,పందిరాజు గౌడ్,లక్ష్మీ , పుష్ప, మంగ, రమ, ప్రగతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతా

## -18వ వార్డు అభ్యర్థి దోసపాటి శ్రీనివాసరావు





**కల్లూరు ఫిబ్రవరి 06(సూర్య న్యూస్):**

కౌన్సిలర్ గా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించడానికి తన స్నేహితుడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆలోచన, సూచనల మేరకు 18 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గా పోటీ చేస్తున్నట్లు దోసపాటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన స్నేహితుడితో పాటు కల్లూరు రాజకీయాల్లో సుదీర్ఘంగా ప్రజలతో ఉన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు సహకారంతో రాజకీయంగా ప్రజల ముందుకు వస్తున్నానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయనంద్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకారాలతో 18వ వార్డును కల్లూరు మున్సిపాలిటీలోనే నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దే బాధ్యతనాదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఓటరు ఉండడంటే అతిశయోక్తి కాదు అనే తరహాలో ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తానని కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థించారు.

# 57 వ డివిజన్‌లో సమస్యలను పరిష్కరిస్తా

**- గంగపుత్రుల కమ్యూనిటీ హాల్ పై మొదటి ఫ్లోర్ నిర్మాణానికి రూ 10 లక్షలు కేటాయిస్తా**
**- ఇందిరమ్మ ఇండ్లలలో ప్రాధాన్యత కల్పిస్తా**
**- విలేకరులతో ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ అభ్యర్థి సాహెరా బేగం**





**కొత్తగూడెం సూర్య( మేజర్ న్యూస్ )-**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్లో పెండింగ్లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. శుక్రవారం 57వ డివిజన్ పరిధిలో సిపిఐ అభ్యర్థి మహమ్మద్ సాహేరా బేగం విజయాన్ని కాంక్షిస్తూ పాదయాత్ర తో పాటు ప్రజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సిపిఐ అభ్యర్థి సాహెరా బేగంతో కలిసి తనను కలిసిన విలేకరులతో ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండు సంవత్సరాల కాలంలోనే 57 వ డివిజన్లో అభివృద్ధి పనుల కోసం ఒక కోటి రూపాయలను కేటాయింపు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో గతంలో గంగపుత్రుల కోసం నిర్మించిన కమ్యూనిటీ హాల్ పై భాగంలోని ఒక మొదటి ఫ్లోర్ నిర్మాణానికి రు. 10 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. 57వ డివిజన్లో ప్రత్యేకించి గంగపుత్రుల కోసం ఆ వార్డు మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ యూసుఫ్ సహకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మించిన విషయం డివిజన్ లోని ప్రజలందరికీ తెలుసునన్నారు. అంతేగాక హనుమాన్ టెంపుల్ ముందు ఉన్న కమ్యూనిటీ హాల్ లో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి అతి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఈ డివిజన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తరచుగా జరిగే దొంగతనాలను, అల్లర్లు జరగకుండా చూస్తానని పేర్కొన్నారు. ఈసారి వచ్చే ఇందిరమ్మ ఇండ్లలో 57వ డివిజన్ కు ఎక్కువగా కేటాయించేందుకు శ్రద్ధ చూపుతాను హామీ ఇచ్చారు. మాజీ కౌన్సిలర్ యూసుఫ్, ప్రస్తుత సిపిఐ అభ్యర్థి సాహెరా బేగంలు ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేయడమే కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన పనులను సకాలంలో పూర్తిచేసే ప్రజల మన్ననలను పొందారన్నారు. ఈ ప్రచారంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సంక్షేమ పథకాలే మా గెలుపుకు నాంది!

**- కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో తూము చౌదరి ఆధ్వర్యంలో ప్రచారం,-10, 49, 57 ముప్పాని నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ల గెలుపు**
**- కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి డివిజనులలో ముమ్మరం ప్రచారం**





**కొత్తగూడెం,సూర్య ( మేజర్ న్యూస్ )-**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్లనే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారని కొత్తగూడెం కార్పొరేషన్ జరుగుతున్న ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన తూము చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 10 49 57 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ అభ్యర్థులు కాంగ్రెస్ కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగేడివిజన్ లోని ప్రతి గల్లీలో, ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకున్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల కు వివరించారు. ఇందిరమ్మ ఇంల్లు, గృహ జ్యోతి, చేయూత నెలవారి పింఛన్లు, ప్రతి ఇంటికి రేషన్ కార్డులు, వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో 10,49,57, కార్పొరేషన్ ఇంచార్జ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, యాసారపు నరసింహారావు, బండా వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు అప్సర ఖాన్, అక్బర్, మతిన్, సంతుసోమిరెడ్డి, జె బి మోహన్, సోమ ంతుల సత్యనారాయణ, వాసాల రాజు, రామ లక్ష్మణ్ రెడ్డి, నాగమణి, లక్ష్మి, కల్పన, శ్యామల, ఆసియా బేగం, శ్యామ్, ఇరుకల రామారావు, షేర్, నయీమ్, ఏఎస్ రత్నం, భాష బోయిన శాంతి, సప్పిడి పద్మ, స్వర్ణ, నల్లి రాజేశ్వరి, నగ్మా, దుర్గి లతా, బిక్షపతి గుంపుల మహేష్, బొడికల పుష్పలత, ఆరే రాణి, అరవింద్, కిరణ్, సందీప్, ఇమ్రాన్, సాయి, శోభన్, బండి రాంజీ, కొదమూరు సత్యనారాయణ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బడ్జెట్ ప్రచార్ అభియాన్-2026లో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వ్యాపారి సంవాద్ కార్యక్రమం




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బడ్జెట్ ప్రచార్ అభియాన్–2026లో భాగంగా వ్యాపారి సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా రూపొందించబడిందన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలనే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఏఐ ఆధారిత జనరేషన్ కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘకాలం దేశాన్ని పాలించినప్పటికీ, దేశాన్ని ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయిందని విమర్శించారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ బడ్జెట్‌ను రూపొందించామని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేశామని వివరించారు. బడ్జెట్‌పై కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీల నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారని, తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణకు ఐదు వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు మంజూరు చేశామని, పట్టణ,గ్రామీణ ప్రాంతాలకు నిధులతో పాటు గ్రాంట్లు కూడా అందించామని తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద తెలంగాణలోని 42 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని వెల్లడించారు. దేశంలో ఏర్పాటు చేస్తున్న ఏడు హై స్పీడ్ రైల్ కారిడార్లలో మూడు హైదరాబాద్‌కు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రజల పట్ల ప్రధాని మోదీకి అపారమైన ప్రేమ ఉందని, అలాగే మోదీపైన తెలంగాణ ప్రజలకు కూడా విశ్వాసం ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం అయిందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి వీబీ జీ రామ్ జీ పథకానికి బడ్జెట్‌లో గతంతో పోలిస్తే ఎక్కువ నిధులు కేటాయించామని ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ, 2047 వికసిత భారత్ లక్ష్యంగా బీజేపీ పని చేస్తున్నదని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు దేశ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.

# ప్రజా పాలన.... ఇంటి వద్దకే సేవలు అనే లక్ష్యంతోనే

**- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే విజయం సాధిస్తాం**
**- ప్రజలకు అందుబాటులో ఉంటూ అందిస్తున్నాం**
**- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నా**
**- కాంగ్రెస్ అభ్యర్థి సత్యభామ, మాజీ కౌన్సిలర్ సుందర్ రాజు**





**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్ ) -**
ప్రజా పాలన... ఇంటి వద్దకే సేవలను లక్ష్యంతోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నానని 56వ డివిజన్ అభ్యర్థి సత్యభామ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతా కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తన భర్త సుందర్రాజు కూడా మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిపించిన ప్రజలకు అనేక సేవలు అందించారని, తాను కూడా మాజీ కౌన్సిలర్ గా ప్రజాసేవలోని కొనసాగానని మరోసారి ఈ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలకు మరింత సేవలు అందిస్తానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు రెండు సంవత్సరాలు కాలంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిందని వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తనకు విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ కు తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతోనే విజయం సాధిస్తానని భీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బోర్డులో నిలిచిన సత్యభామ, తన భర్త సుందర్ రాజ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలను వివరించారు. గతంలో కౌన్సిలర్లుగా తమను ప్రజలు గెలిపించారని, వారిచ్చిన ఆదరణతోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా కార్పొరేటర్గా గెలిపిస్తే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో డివిజన్లో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరింప చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

**- మణుగూరులో ప్రైవేట్ ఆసుపత్రుల ఆకస్మిక తనిఖీ**
**- నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు**
**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్**



మణుగూరు ఆర్ సి , సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) – మణుగూరు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరును జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.?సాధారణ ప్రసవాలపై ?తనిఖీల్లో భాగంగా మొదట స్ప్రింగ్ ప్రసూతి ఆసుపత్రిని సందర్శించి అక్కడ గర్భిణీలకు సంబంధించిన నమోదు పత్రాలను (ఎఫ్–ఫారమ్) తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని రికార్డుల నిర్వహణను పరిశీలించిన ఆయన, గర్భిణీలకు సాధారణ ప్రసవం అయ్యేలా ప్రోత్సహించాలని వైద్యులకు సూచించారు. ?సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను వివరించే సమాచార మరియు అవగాహన సామగ్రిని ఆసుపత్రిలో ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించారు.?సే ‌వల్లో నాణ్యత ఉండాలన్నారు.? అనంతరం సాయి మమతా జనరల్ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ అందుతున్న చికిత్సలు, సిబ్బంది అందుబాటు, రోగుల రక్షణ మరియు పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్య శాఖతో కలిసి పనిచేస్తూ, ప్రజలకు నైతిక విలువలతో కూడిన వైద్యం అందించాలని స్పష్టం చేశారు.?ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని.. ఈ తనిఖీల నిబంధనలు అతిక్రమించే ఆసుపత్రులపై చర్యలు ఉంటాయన్నారు. ?ఈ తనిఖీల్లో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిశాంత్ రావు, మోహన్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ అధికారి గొంది వెంకటేశ్వర్లు, ఆరోగ్య విద్యాధికారి పరంగని తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే ఆరోగ్యం



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ ):– క్రీడలు ఆరోగ్యం, ఉల్లాసాన్ని కలిగిస్తాయని భద్రాచలశీ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు.. వయసుతో సంబంధం లేకుండా హోదాను మరిచిపోయి సంతోషంగా అందరితో కలిసి ఉత్సాహంగా క్రీడలలో పాల్గొంటే ఆ అనుభూతిని మనం చిన్నప్పుడు చదువుకునే రోజులలో ఆడుకునే ఆటలు గుర్తుకు వచ్చి చిన్ననాటి స్మృతులను మననం చేసుకుంటు మై మరిచిపోయి ఊహాలోకాల్లోకి వెళ్ళిపోతామని అన్నారు. భద్రాచలంలోని శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో క్లబ్, డే, సందర్భంగా టెన్నిస్ , సెటిల్ బ్యాట్మెంటన్ రెండు రోజులు నిర్వహించిన క్రీడలలో ఐఎఎస్, ఐపీఎస్, అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొని నిర్వహించిన టెన్నిస్, సెటిల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలు ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడలలో గెలుపొందిన అధికారులకు బహుమతి ప్రధానం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మరియు వివిధ హోదాలలో పనిచేయుచున్న అధికారులు ఎవరైనా కానీ ఉదయం నుంచి తన విధి నిర్వహణలో బిజీగా ఉండి ఆటవీడుపుగా అందరితో కలిసి కాసేపు సేద తీరడానికి భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామ ఆఫీసర్ క్లబ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆఫీసర్స్ క్లబ్ నిర్వాహకులు క్లబ్ దినోత్సవం సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు.క్లబ్ డే సందర్భంగా రెండు రోజులుగా టెన్నిస్ మరియు షటిల్ బ్యాట్మెంటన్ క్రీడలలో 18 జట్లు పాల్గొన్నాయని, వివిధ హోదాలకు సంబంధించిన అధికారులు బృందాలుగా ఏర్పడి టెన్నిస్ మరియు సెటిల్ బ్యాట్మెంటన్ క్రీడలలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు.సెటిల్ బ్యాట్మెంటల్ లో మొదటి బహుమతి ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆనంద్, రెండవ బహుమతి వరుణ్, శేఖర్ అలాగే టెన్నిస్ లో మొదటి బహుమతి సలీం, రాజు, రెండవ బహుమతి ఐటీడీఏ పిఓ రాహుల్, రాజేందర్ గెలుచుకున్నారని, అలాగే కిన్నెరసాని లో జరిగిన జిల్లా స్థాయి సెటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ విజేతలకు హరిప్రసన్నకుమార్ మరియు కుంజ సురేష్ కుమార్ విజేతలుగా నిలిచి, రాష్ట్రస్థాయి సెటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ఎన్నిక కావడంతో శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్ షటిల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఐటిడిఏ పిఓ రాహుల్, జడ్జి శివ నాయక్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, డా, రమేష్ చంద్ర, విజయ్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలు ఉన్నత విద్యకు నిలయాలు - జిఎం దుర్గం రామచందర్




మణుగూరు ఆర్ సి ;సింగరేణి పాఠశాలలు ఉన్నత విద్యకు నిలయాలని ఏరియా జిఎం దుర్గం రామచందర్ అన్నారు.గురువారం పివి కాలనీ సింగరేణి పాఠశాలలో 48వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనరల్ మేనేజర్ పాల్గొన్నారు. విశిష్ట అతిధులుగా జిఎం( సివిల్) డి వెంకటేశ్వర్లు, సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్, ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం(పర్సనల్)ఎస్ రమేశ్, డిజిఎం( సివిల్) శివ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రామాణల విద్యకు నిలయాలు సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు సకల సౌకర్యాలతో ఉన్నతమైన విద్యతో పాటు వైజ్ఞానిక సృజనాత్మకతను కూడా భోదిస్తూ ఉందన్నారు. సింగరేణి పాఠశాలలో విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో తమ ప్రతిభను చాటుతు ఎంతో కీర్తి గడిస్తున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో చదువుతూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి చదువుకున్న పాఠశాలకు పేరు ప్రతిష్టలు పెంచాలని సూచించారు. ఇంచార్జ్ జిఎం( సివిల్) ఽ ఎడ్యుకేషన్ పాట్రాన్ మెంబర్ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి క్రమ శిక్షణ, అంకితభావం, ఏకాగ్రత, సంకల్పం అవసరమని పేర్కొన్నారు. సింగరేణి పాఠశాల కరెస్పాండెంట్ ఽ డిజిఎం(పర్సనల్)ఎస్ రమేశ్ మాట్లాడుతూ.. సమయం ఎంతో విలువైనదని సెల్ ఫోన్ లకు,టివి లకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృధా చేయకుండా చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి గొప్ప విద్యావంతులుగా ఎదిగి తల్లిదండ్రులు కన్న కలలు నిజం చెయ్యాలని, సమాజానికి, దేశానికి స్ఫూర్తిదాయకమైన సేవలు అందించాలన్నారు.అనంతరం సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కల్యాణి వార్షిక రిపోర్ట్ నివేదించినారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో క్రీడాశీశాలలో పాల్గొన్న విద్యార్థులకు అతిధులు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థైన శ్రీకర్ , ఎంటి(ట్రైనీ) ఐటి?,అన్విత,మెకానికల్ ఫోరెమెన్, పాఠశాల హెచ్ఎం ఆర్. కల్యాణి సన్మానించారు. అలాగే పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను, ఉత్తమ కార్యాలయ సిబ్బందికి బహుమతులను అందజేశారు. కార్యక్రమశీలో ఎం. వేణు, ఎం.పి.మస్తానయ్య, ఉపాధ్యాయులు, పిఈటి షాహిద్, ఉపాధ్యేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరాలు పాల్గొన్నారు.



## ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి - ఓ ఎస్ డి నరేందర్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఓ ఎస్ డి నరేందర్ సూచించారు. శుక్రవారం ఆయన గుండాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ పరిసరాలు, రికార్డులు, మల్కానా, స్టేషన్ డైరీ, పెండింగ్ కేసులు, స్టేషన్ నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వారి పనితీరును తెలుసుకుని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనీ సూచనలు చేశారు. ముఖ్యంగా కేసుల వేగవంతమైన దర్యాప్తు, స్టేషన్ శుభ్రత, రికార్డుల సరైన నిర్వహణ, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని ఆదేశించారు.ఎక్సమిస్ట్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్టేషన్‌లో అందుబాటులో ఉన్న సదుపాయాలు, భద్రతా చర్యలు, సిబ్బంది హాజరు పరిస్థితిని కూడా పరిశీలించారు. స్టేషన్ పరిధిలో జరుగుతున్న చట్టవ్యవస్థ పరిస్థితులపై వివరాలు తీసుకుని అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ తిరుపతి, ఎస్ఐ సైదా రాహుఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండపల్లి దంపతులను అభినందించిన మంత్రి పొంగులేటి

ఇల్లందు, సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) ఇల్లందు మున్సిపల్ ఎన్నికల ప్రచార సభకు హాజరైన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 23 వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండపల్లి సరిత గణేష్ దంపతులను ఆశీర్వదించారు. కార్నర్ మీటింగ్ సందర్భంగా ఇల్లందు కు వచ్చిన మంత్రి కి ఎమ్మెల్యే కోరం కనకయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మల పాటి వేంకటేశ్వర రావు తో పాటు 23 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొండపల్లి సరిత ఆమె భర్త కొండపల్లి గణేష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం కొండపల్లి దంపతులను ఆత్మీయంగా దగ్గరకు తీసుకొని ప్రచార సరళి ఎలా ఉందని అడిగి భారీ మెజారిటీతో గెలుపొందా లని సూచించారు.



# యువత అన్ని రంగాల్లో రాణించాలి

**- సీఎం కప్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ**
**- నూతన పోలీస్ క్రీడా మైదానంలో పోటీలు**
**- పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు.....**







చర్ల, సూర్య(మేజర్ న్యూస్):-సీఎం కప్ డివిజన్ స్థాయి క్రీడా పోటీలను చర్ల మండలంలోని నూతనంగా నిర్మితమైన పోలీస్ క్రీడా మైదానంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలని లక్ష్యంతో 75 లక్షల స్పెషల్ సెంట్రల్ అసిస్టెంట్ నిధుల సహకారంతో చర్ల పోలీసులు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన క్రీడా మైదానంలో సీఎం కప్ నిర్వహించడం ఆనందదాయకంగా ఉన్నదని అన్నారు.భద్రాచలం దుమ్ముగూడెం చర్ల మండలాల్లోని యువతి,యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ క్రీడా పోటీలు సదవకాశం అని తెలిపారు. ఈ మండలాల్లోని ఎంతోమంది యువ క్రీడాకారులు రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికే తమ సత్తా చాటుకుంటున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో ముందుకెళ్లి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఏజెన్సీ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని యువత అన్ని రంగాల్లో రాణించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని తెలియజేశారు. మారుమూల గ్రామాలలో నివసించే ప్రజలను పోలీస్ శాఖ ఆదరిస్తూ వారిని అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నివసించే ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తున్నదన్నారు.ఆదివాసి ప్రజలకు విద్య,వైద్యం,రహదారి వంటి మౌలిక సదుపాయాలను అందించడంలో ఇతర శాఖల సమన్వయంతో పోలీసు అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.

**- క్రీడా మైదానం ఏర్పాట్లు చర్ల సిఐ కృషి భేష్**

భద్రాచలం ఎఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో చర్ల సిఐ రాజు వర్మ నేతృత్వంలో జరిగిన నిరంతర కృషితోనే ఇంత సౌకర్యవంతంగా నిర్మితమైన క్రీడా మైదానం పూర్తయిందని కితాబిచ్చారు సిఐ రాజు వర్మకు కితాబిచ్చారు.ఈ క్రీడా మైదానాన్ని సద్వినియోగం చేసుకొని యువకులు క్రీడలలో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. క్రీడా మైదానం ఏర్పాటులో సిఐ రాజు వర్మ కు సహకరించిన ఎస్సైలు రెడ్డెం నర్సిరెడ్డి, కేశవ్, చర్ల పోలీస్ సిబ్బందిని అభినందించారు. సీఎం కప్ ప్రారంభోత్సవం సందర్భంగా చర్ల సిఐ, ఎస్ఐలను జిల్లా కలెక్టర్, ఎస్పీ లు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిస్టిక్ స్పోర్ట్స్ సెక్రటరీ పరంధామయ్య రెడ్డి, మూడు మండలాల పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో పాఠశాల విద్యార్థులకు తిథి భోజనం

**-కాకర్ల పాఠశాలకు అన్నివిధాలా సహరిస్తున్న మిరియాల రమేష్**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం దాతల సహకారంతో విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేసారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్ రావు పర్యవేక్షణలో గ్రామస్తులు మిర్యాల రమేష్ సహకారంతో విద్యార్థులకు తిథి భోజనం నిర్వహించారు.కాకర్ల గ్రామానికి చెందిన కెవి వెంకటేశ్వర రావు కుమారుడు వెంకట శ్రీరామ హరిన్ ల పెళ్లి రోజును పురస్కరించుకొని తిథి భోజన ఏర్పాట్లు చేసారు.మరో దాతలు వాసినేని శ్రీనివాస్ రావు తండ్రి పిచ్చయ్య జ్ఞాపకార్థం,చారుగుండ్ల లక్ష్మి భర్త చారుగుండ్ల జగన్నాథం జ్ఞాపకార్థంగా పాఠశాలలో తిథి భోజనాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వడ్డించారు.పాఠశాల కు అన్నివిధాలా సహకరిస్తున్న మిరియాల రమేష్ కు ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు,పెంటి శ్రీనివాస్ రావు,శంకర్,సంపత్,మాధవి,రాణి, మాధురి,ఆఫీస్ సిబ్బంది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు.



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు--2026 ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కెఎల్ఆర్ జూనియర్ కళాశాల, అలాగే భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలను సందర్శించారు.పరీక్షలు బోర్డు నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఐదవ రోజున పరీక్షకు  ఉదయం, మధ్యాహ్నం సెషన్లు కలిపి మొత్తం 1804 మందికి గాను 1730 మంది విద్యార్థులు ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయం తెలియజేసిందని ఆయన తెలిపారు..

# షాది ఖానా మంజూరు పట్ల హర్షం



ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) -స్థానిక గోవింద్ సెంటర్లోని ప్రభుత్వ స్థలంలో షాదీ ఖానా ను నిర్మిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం మంత్రిని కలిసి హర్షం వ్యక్తం చేశారు. ఇల్లందులో షాది ఖానా లేకపోవడం మూలంగా పేద ముస్లిం సోదరులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన మంత్రి శ్రీనివాసరెడ్డి మంజూరు చేయడం సంతోషకరమని అన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఓఎస్డీ

ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్ )-ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్‌ను ఓఎస్డీ, అదనపు ఎస్పీ నరేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి,సిబ్బంది పనితీరును సమీక్షించారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి వేగం పెంచాలని సూచించారు.టీఎస్పీఎస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను విచారించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, గస్తీ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను కూడా ఆయన పరిశీలించారు. పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి ప్రజల్లో నమ్మకం పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం మండలంలో వైన్స్ -- బెల్ట్ షాపుల మాయాజాలం..?



– ఎమ్మార్పీకి మించి విక్రయాలు
– అన్ని బ్రాండ్ల బెల్ట్ షాపుల్లోనే లభ్యమవుతున్నాయన్న ఆరోపణలు

కారకగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ ) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గం కరకగూడెం మండలంలోని వైన్స్ షాపుల వ్యవహారాలపై మందుబాబుల్లో ఆందోళన పెరుగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరకే మద్యం విక్రయించాల్సి ఉండగా, బెల్ట్ షాపుల్లో మాత్రం ఎమ్మార్పీకి మించి రూ.20 నుంచి రూ.80 వరకు అదనంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.వైన్స్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు మద్యం ఎమ్మార్పీకి ఇస్తున్నారా..? లేక 10 శాతం, 20 శాతం వరకు అదనంగా చూసుకొని సరఫరా చేస్తున్నారా..? అన్న సందేహాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. నేరుగా బెల్ట్ షాపులకు వెళ్లే మందుబాబుల జేబులకు భారీ గండిపడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే... వైన్స్ షాపుల్లో దొరకని కొన్ని బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో మాత్రం సులభంగా లభిస్తున్నాయన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. దీని వెనుక సిండికేట్ వ్యవస్థ పనిచేస్తోందా..? అనే అనుమానాలు బలపడుతున్నాయి. వైన్స్ షాపులు––బెల్ట్ షాపుల మధ్య లోపాయికారీ ఒప్పందాలే ఇందుకు కారణమని మందుబాబులు ఆరోపిస్తున్నారు.

**– సంబంధిత అధికారులు మాత్రం 'నీమ్మకు నీరెత్తినట్టు'**

వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీలు లేకపోవడం, అక్రమ విక్రయాలపై చర్యలు కనిపించకపోవడంతో అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కనీసం ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి వైన్స్ షాపులు, బెల్ట్ షాపులపై విస్తృత తనిఖీలు చేపట్టి ఎమ్మార్పీకి మించి విక్రయాలు అరికట్టాలని కరకగూడెం మండలంలోని మందుబాబులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకుంటారా..? లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా..? అనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది..

# ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





చర్ల,సూర్య (మేజర్ న్యూస్)–చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పార్టీలు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.అన్ని విభాగాలను సమగ్రంగా తనిఖీ చేశారు.సిబ్బంది హాజరు పట్టికలు,అవుట్ పేషెంట్ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి ఆసుపత్రి నిర్వహణ తీరుపై వైద్యులు,సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా, అన్ని రోగాలకు మందులు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన జ్వరం జలుబు దగ్గు వంటివి దరిచేరకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణ, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని రోగాలకు మందులు ఇచ్చేలా ఒక నెల ముందుగానే మందుల ఆవశ్యకతను జిల్లా ఔషధ నిలయంలో సమర్పించాలని వైద్యాధికారిని ఆదేశించారు. అన్ని రకాల మందులను, వ్యాక్సిన్ లను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. రోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అవసరమైన పరికరాలు, కావలసిన వసతులపై సమగ్ర నివేదిక అందిస్తే దానిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇతనికీల్లో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ బూరుగడ్డ సాయి వర్ధన్, వైద్యులు పెద్దాడ కాంత్,రవికుమార్,నర్సింగ్ సిబ్బంది,ఫార్మసిస్ట్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించండి

– డ్రై డే కార్యక్రమాలను పరిశీలించిన అడిషనల్ డిఎంహెచ్ఓ సైదులు

–గ్రామీణ ప్రయివేట్ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూచన



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–జూలూరుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గుండెపుడి హెల్త్ సబ్ సెంటర్ ను శుక్రవారం భద్రాచలం అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు సదర్శించారు.శుక్రవారం గ్రామంలో డ్రై డే కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు.మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డిఎంహెచ్ఓ సైదులు సూచించారు.మండల పరిధిలో ప్రథమ చికిత్సా కేంద్రాలు నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యులు,ప్రయివేట్ వైద్యులతొ సమావేశమైయ్యారు.ఈ సందర్భంగా అడిషనల్ డిఎంహెచ్ఓ సైదులు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ వద్దకు వచ్చిన రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని,పరిమితికి మించి వైద్యం చేయవద్దని సూచించారు.అర్హతకు మించిన వైద్యం చేస్తే సహించబోమని,యాంటీబయాటిక్స్,స్టెరాయిడ్స్,పెయిన్ కిల్లర్స్ ఇవ్వవద్దని సూచించారు.ప్రయివేట్ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అడిషనల్ డిఎంహెచ్ఓ సైదులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజశ్రీ,హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్,హెల్త్ అసిస్టెంట్ కృష్ణ,అశోక్, ఏఎన్ఎం లు,ఆశా లు పాల్గొన్నారు.



# అండర్- 15, రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు జిల్లా జట్టుఎంపిక



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఆమెచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం లోని ప్రగతి మైదానశీ గ్రౌండ్ నందు అండర్ –15 బాల,బాలికల రెజ్లింగ్ జిల్లా జట్టును ఎంపిక చేసేందుకు జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ ఎంపిక పోటీలలో జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన చెందిన 50 మంది బాల,బాలికలుపాల్గొనగా వయస్సు ,బరువు,ను బట్టి వివిధ కేటగిరీలలో జరిగిన పోటీలలో పాల్గొని తలపడి అత్యంత ప్రతిభ కనబరిచిన రెజ్లింగ్ క్రీడాకారులను జిల్లా బాల బాలికల జట్లను ఎంపిక చేయటం జరిగింది. బాలుర 41 కేజీ విభాగంలో 1)ఎల్ .హర్షిత్ కుమార్ 2)44 కేజీ విభాగంలో బి.రాకేష్,

3) 48 కేజీ ల విభాగంలో టి.ఆకాష్ 4) 52 కేజీ విభాగంలో టి.శివరాం, 5) 57 విభాగంలో బి. విగ్నేష్, 6) 62 కేజీస్ విభాగంలో

ఇ.కిషోర్.గ్రీకోరోమన్ స్టైల్ 1)44 కేజీల విభాగంలో బి.అరుణ్ 2) 57 కేజీ విభాగంలో ఎల్.రామ్ చరణ్,3) 62 కేజీ విభాగంలో

బి. రాము,1)బాలికల 46 కేజీ విభాగంలో వి.శరణ్య,2)62 కేజీల విభాగంలో వి.సాయి శృతి. ఎంపికయ్యారు.జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8వ తేదీన హైదరాబాదులో తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యం నందు జరిగే అండర్–15 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని కాశీ హుస్సేన్ పేర్కొన్నారు, రెజ్లింగ్ జాతీయ

సీనియర్ క్రీడాకారుడు ఏ.వెంకట ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపిక పోటీల కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్,ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ, ఫిజికల్ డైరెక్టర్లు రవి ,శశికళ పలువురు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులలో ఉన్న అధికారులు బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోండి

– డిస్ట్రిక్ట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు



అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈనెల 11-02-2026 నా అశ్వరావుపేట మున్సిపాలిటీలో జరిగే ఎన్నికల విధులలో పాల్గొన్న అధికారులు తమ బ్యాలెట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్ట్రో ఽ మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు సూచించారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొన్న అధికారులు ఈనెల 7 8 వ తేదీలలో బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు 8వ తేదీ సాయంత్రం ఐదు గంటల సమయంలో బ్యాలెట్ ఓటు సమయం ముగుస్తుందని తరువాత అనుమతించబడదని స్పష్టం చేశారు.

# పోలింగ్ అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన.



కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పూర్తిస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. శుక్రవారం పాల్వంచలోని అనుబోస్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నియమితులైన పిఓ లు, ఏపీవోలు కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో చిన్నపాటి తప్పిదం కూడా పెద్ద సమస్యలకు దారితీయవచ్చని అన్నారు. అందువల్ల ప్రతి పోలింగ్ అధికారి పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు, అలాగే ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఓటింగ్ సామగ్రి నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలు, ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పారదర్శకత, నిష్పక్షపాతత్వం అత్యంత కీలకమని , ఎన్నికల కోడ్‌ను కఠినంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలు లేదా అవకతవకలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో వివరించిన అంశాలను పూర్తిగా అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె తెలిపారు. శిక్షణ సందర్భంగా పోలింగ్ అధికారులు (పీ.ఓలు), అసిస్టెంట్ పోలింగ్ అధికారులు (ఏ.పి.ఓలు) వ్యక్తం చేసిన సందేహాలను జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ సవివరంగా నివృత్తి చేసి, ఎన్నికల నిర్వహణపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం గడ్డపై ఎగిరేది ఎర్ర జెండానే

- కార్పొరేషన్ అభివృద్ధికి సిపిఐనే దిక్సూచి
- అహంకారులకు కార్పొరేషన్ ఎన్నికలు గుణపాఠం కావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కూనంనేని రోడ్ షోలు, ప్రచార సభలకు అపూర్వ స్పందన





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 20, 57, 49, 10, 58. 59. 60 డివిజన్లలో నిర్వహించిన భారీ రోడ్ షోలు, బహిరంగ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. కొత్తగూడెం అభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర చిరస్మరణీయమని, బడుగు బలహీన వర్గాల గొంతుకగా సీపీఐ ఎల్లప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేశారు. బస్తీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల నుంచి సంక్షేమ ఫలాల పంపిణీవరకు వరకు ప్రతి అంశంపై తాము పోరాడుతామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అనివార్యమని పేర్కొన్నారు. గడిచిన రెండేళ్లలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశానని, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెట్టేందుకు ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా, నిబద్ధత గల సిపిఐ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా అహంకారులకు తగినరీతిలో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేవలం కాంట్రాక్టులు కాదని, సామాన్యుడి ముంగిటకు సంక్షేమ ఫలాలు చేరడం, కార్పొరేషన్ సమగ్రంగా అభివృద్ధి సాధించడమే నిజమైన విజయమని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమాల్లో జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, అభ్యర్థులు మూడ్ గణేష్, సహేరా మహమ్మద్, బోయిన విజయ్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ సల్మా, కొచ్చెర్ల రాకేష్ కాంత్, ఇమ్రాన్ మహమ్మద్, బేత అనంతలక్ష్మి, నాయకులు యూసుఫ్, తుమ్మ నర్సయ్య, పల్నాటి ప్రశాంత్, అస్మత్, జడల ప్రకాష్, అజీజ్, జక్కుల రాములు, కుమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి వనమాకు భారీ షాక్ ఇచ్చిన "బత్తుల"

- బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిన వీరయ్య
- రాష్ట్రమంత్రి పొంగులేటి సమక్షంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరికలు



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్ )= బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన తనయుడు వనమా రాఘవేంద్రరావులకు భారీ షాక్ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇలాంటి ఘటనలు సహజంగానే జరుగుతాయని పలువురు విశ్లేషకులు వ్యాఖ్యానిస్తూన్నారు. వామపక్ష పార్టీలో సామాన్య కార్యకర్తగా రాజకీయాల్లో చేరిన ఆయన టిఆర్ఎస్ పార్టీలో చేరి మాజీ మంత్రి వనమాకు ముఖ్య అనుచరుడుగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుల సమక్షంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని మాతృ సంస్థ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బత్తుల వీరయ్య మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీలో అనేక పొగడ్తలు, అవమానాలు, అవహేళలు భరించలేని విధంగా ఉన్నందున పార్టీకి రాజీనామా చేసి పొంగులేటి ఆధ్వర్యంలో జాయిన్ కావడం జరిగినదని తెలిపారు. అలాగే గత 16 సంవత్సరాలుగా వనమా వెంకటేశ్వరరావు వారి కుటుంబం వనమా రాఘవ ఎన్నో అవకాశాలు ఇచ్చారని, నేను కూడా శక్తివంతం లేకుండా వారికోసం కష్టపడ్డానని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులు బిఆర్ఎస్ పార్టీలో వర్గ పోరు పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కొత్తగూడెంలో గ్రూప్ పాలిటిక్స్ చేస్తున్నారని, అయినా తామందరం ఎంతో ఇష్టంగా ఉండే నాయకుడు వనమా రాఘవని టార్గెట్ చేస్తూ అనేక అవమానాలకు గురి చేస్తున్న తరుణంలో తాను భరించలేకపోయాను అన్నారు. అయినా ఇకనైనా మారుతారని అనుకున్నానని, ఎటువంటి మార్పు లేదని, సీనియర్ నాయకులను అవమానిస్తూ నేనే రాజు నేనే మంత్రి తనకు అవగాహన ఉందని భావించుకుంటూ ఉన్నారని వ్యాఖ్యానించారు. ప్రతి విషయంలో వాళ్లకు అడ్డుపడుతూ కొంతమంది చెంచాలు మాటలు వింటూ పై నాయకత్వానికి తప్పుడు సలహాలు ఇస్తున్న క్రమంలో అక్కడ మాకు భవిష్యత్తు లేదు అనేది గ్రహించిన తర్వాతనే తాను పార్టీ మారాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. అనేక పోరాటాలు అనేక ఉద్యమాలు చేసి వామపక్షాలు విద్యార్థి దశలోంచి నేర్చుకొని వచ్చిన మేము ఇక్కడ ఉంటే ఏం సాధించలేము అని గుర్తించి బయటికి వెళ్తున్నామన్నారు. అయినా తన లక్ష్యం ప్రతి పేదవాడికి కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి సాయం చేయాలన్నదేనని, అది ఒక్క నా అభిమతం తప్పుగా అనుకోకుండా మీరందరూ సహకరించాలని కోరుకుంటున్నానని కోరారు. తనతో పాటుగా కొత్తగూడెం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడ హరినాయక్, బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కత్తి బాలకృష్ణ, డాక్టర్ మామిడాల సాంబశివరావు,జక్కుల పాల్గొన్న తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో పొంగులేటి నాయకత్వంలో భారీ ఎత్తున చేరికలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.

# ఖబడ్దార్ కాంగ్రెస్ గూండాలారా!

**- కాంగ్రెస్ అరాచక సామ్రాజ్యానికి అశ్వారావుపేటలో కాలం చెల్లింది**
**- ఇది రాజకీయం కాదు.. 'రాజకీయ వ్యభిచారం**
**-13వ వార్డులో జూపల్లికి పరాభవం తప్పదు..**
**- గొల్లల ఆత్మగౌరవ దెబ్బకు అహంకారం అణిగిపోవాల్సిందే!"**
**- పోలీస్ స్టేషన్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తావా?**
**- బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే నిన్ను తలుపు కూడా తట్టనివ్వం**
**-బి ఆర్ ఎస్ "ఆత్మగౌరవానికి, కాంగ్రెస్ అహంకారానికి మధ్య యుద్ధం**
**- జూపల్లి తీరుపై బిఆర్ఎస్ ఇంచార్జి ఘాటు విమర్శలు!"**
**- మీ బెదిరింపులకు భయపడేది లేదు.. అశ్వారావుపేటలో ఎగిరేది గులాబీ జెండానే!"**





అశ్వారావుపేట ,సూర్య (మేజర్ న్యూస్ ) – అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో అశ్వారావుపేట రాజకీయ క్షేత్రం ఒక్కసారిగా వేడెక్కాయి. స్థానిక కేమిలేయిడ్స్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూశనం మరియు ఎన్నికల ఇంచార్జి ఉప్పల వెంకటరమణ పాల్గొని ప్రత్యర్థులపై నిప్పులు చెరిగారు. ఆయన ప్రసంగం ఆద్యంతం హెచ్చరికలు, సవాళ్లతో సాగింది. ప్రత్యర్థి పార్టీ నాయకుడు రమేష్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అరాచకాలకు, అహంకారానికి అశ్వారావుపేట గడ్డపై చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఆయన గర్జించారు.

**- రాజకీయ వ్యభిచారానికి అడ్డాగా మార్చారు**

"ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఏ జెండా ఎగిరినా.. ఇక్కడ మాత్రం ఒకే వ్యక్తి పెత్తనం చెలాయించడం ఒక దౌర్భాగ్యపు సంప్రదాయంగా మారింది" అని వెంకటరమణ మండిపడ్డారు. ఈ పద్ధతిని ఆయన "రాజకీయ వ్యభిచారం" అని అభివర్ణిస్తూ, ఇలాంటి తీరు వల్ల అశ్వారావుపేట రాజకీయ గౌరవం మంటగలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గాల్లో ఎక్కడా లేని విధంగా ఇక్కడ సాగుతున్న వ్యక్తిగత ఆధిపత్య పోకడలను సహించేది లేదని స్పష్టం చేశారు.

**- పోలీస్ స్టేషన్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తారా?లి**

జూపల్లి తన అధికార బలంతో పోలీస్ స్టేషన్లను, ఎంఆర్ఓ కార్యాలయాలను అడ్డుపెట్టుకుని సామాన్య ప్రజలను, ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నిరంతరం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, ఓటర్లను ఒత్తిడికి గురిచేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. "జూపల్లి గారు.. నీ బెదిరింపులు, నీ గూండాయిజం ఇక ఇక్కడ సాగవు. ఖబడ్దార్!" అంటూ ఘాటుగా హెచ్చరించారు.

**- 13వ వార్డులో కాంగ్రెస్ కి ఘోర పరాభవం తప్పదు**

ముఖ్యంగా 13వ వార్డులో రమేష్ అహంకారానికి గట్టి దెబ్బ తగలబోతోందని వెంకటరమణ జోస్యం చెప్పారు. ఒక సామాన్య గొల్ల కమ్యూనిటీకి చెందిన అభ్యర్థి సంకుల స్వరూప చేతిలో జూపల్లి ఓటమి చెందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తన సొంత వార్డులో నిలబడలేని వ్యక్తి, సామాన్యులున్న వార్డులోకి వచ్చి పెత్తనం చెలాయించాలనుకోవడం ఆయన అవివేకమన్నారు. ఇప్పటికే ఆ వార్డులోని 400 మంది గొల్లలంతా ఏకమై తమ బిడ్డను గెలిపించుకుంటామని ప్రతినబూనారని, 13వ తేదీన వచ్చే ఫలితాలు జూపల్లి రాజకీయ జీవితానికి ముగింపు పలుకుతాయని పేర్కొన్నారు.

**- ప్రజలారా.. ఆత్మగౌరవానికి ఓటెయ్యండి!**

ఈ ఎన్నికలు కేవలం ఓట్ల కోసం జరుగుతున్నవి కాదని, ఇది ఒక కాంగ్రెస్ నాయకుడి అహంకారానికి , అశ్వారావుపేట ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరాటమని ఆయన పిలుపునిచ్చారు. 22 వార్డుల్లోనూ బిఆర్ఎస్ అభ్యర్థులు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నారని, బెదిరింపులకు భయపడకుండా ప్రజలు తమ మద్దతు తెలపాలని కోరారు. అశ్వారావుపేటలో బిఆర్ఎస్ విజయదుందుభిని ఆపలేరని ఉప్పల వెంకటరమణ సవాల్ విసిరారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి.

**- 16 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి శాంతాదేవి గెలుపుకై ఇంటింటి ప్రచారం**
**- ఎంపీ ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి**





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని శాంతాదేవి (కన్నక్క) విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని కొత్తగూడెం అభివృద్ధికి బాటలు వేయాలని ఈ సందర్భంగా కోరారు. 16 డివిజన్ నుండి పోటీ చేస్తున్న శాంతాదేవి ని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించి డివిజన్ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ అభ్యర్థులు.

**- ఎమ్మెల్యే కూనంనేని సేవలను వివరిస్తూ ఓట్ల అభ్యర్థన.**
**-: కంకి కొడవలి గుర్తుకే ఓటేయాలని విస్తృత ప్రచారం.**

పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్)– నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరుగుతున్న ప్రథమ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. 44వ డివిజన్ లో విశ్వంశెట్టి విశ్వేశ్వరరావు, 38వ డివిజన్లో చెరుకూరి శేఖర్, 39వ డివిజన్లో అస్లాం, 41 డివిజన్ లో సాయిబాబా, ఆరవ డివిజన్లో ఉప్పు శెట్టి రాహుల్, 42వ డివిజన్లో టిడిపి ,సిపిఐ అభ్యర్థి గుత్తా వెంకటకృష్ణ రావులు చేస్తున్న ప్రచారం జోరం అందుకుంది. ప్రతి డివిజన్లోనూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి తెచ్చిన నిధులు, నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, విద్యా ఉద్యోగ రంగాలలో చేస్తున్న కృషిని వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి కొత్తగూడెం కార్పొరేషన్ లో సిపిఐ పార్టీని అధికారంలోకి తేవాలని ఓటర్లకు పిలిపిస్తూ ప్రచారాన్ని విస్తృతంగా చేస్తున్నారు. ప్రతి డివిజన్లోను కూనంనేని సాంబశివరావు వీధి వీధినా ప్రచారంలో పాల్గొంటూ, ప్రజలను చైతన్య పరుస్తున్నారు.





## సింగరేణి పాఠశాలలు ఉన్నత విద్యకు నిలయాలు - జిఎం దుర్గం రామచందర్

మణుగూరు ఆర్ సి ;సింగరేణి పాఠశాలలు ఉన్నత విద్యకు నిలయాలని ఏరియా జిఎం దుర్గం రామచందర్ అన్నారు.గురువారం పివి కాలనీ సింగరేణి పాఠశాలలో 48వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనరల్ మేనేజర్ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా జిఎం( సివిల్) డి వెంకటేశ్వర్లు, సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్, ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం(పర్సనల్)ఎస్ రమేశ్, డిజిఎం( సివిల్) శివ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రామాణల విద్యకు నిలయాలు సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు సకల సౌకర్యాలతో ఉన్నతమైన విద్యతో పాటు వైజ్ఞానిక సృజనాత్మకతను కూడా భోదిస్తూ ఉందన్నారు. సింగరేణి పాఠశాలలో విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో తమ ప్రతిభను చాటుతు ఎంతో కీర్తి గడిస్తున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో చదువుతూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి చదువుకున్న పాఠశాలకు పేరు ప్రతిష్టలు పెంచాలని సూచించారు. ఇంచార్జ్ జిఎం( సివిల్) ఉ ఎడ్యుకేషన్ పాట్రాన్ మెంబర్ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి క్రమ శిక్షణ, అంకితభావం, ఏకాగ్రత, సంకల్పం అవసరమని పేర్కొన్నారు. సింగరేణి పాఠశాల కరెస్పాండెంట్ ఉ డిజిఎం(పర్సనల్)ఎస్ రమేశ్ మాట్లాడుతూ.. సమయం ఎంతో విలువైనదని సెల్ ఫోన్ లకు,టివి లకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృధా చేయకుండా చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి గొప్ప విద్యావంతులుగా ఎదిగి తల్లిదండ్రులు కన్న కలలు నిజం చెయ్యాలని, సమాజానికి, దేశానికి స్ఫూర్తిదాయకమైన సేవలు అందించాలన్నారు.అనంతరం సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కల్యాణి వార్షిక రిపోర్ట్ నివేదించినారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో క్రీడాశీశాలలో పాల్గొన్న విద్యార్థులకు అతిథులు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థైన శ్రీకర్ , ఎంటి(ట్రైనీ) ఐటి?,అన్విత,మెకానికల్ ఫోరెమెన్, పాఠశాల హెచ్ఎం ఆర్. కల్యాణి సన్మానించారు.

# రంగు రంగుల కండువాల 'సొల్లు పురాణం' నమ్మొద్దు!

**- పదేళ్లు పాలించి 'పట్టా' ఇవ్వని దొరలు.. ఇప్పుడు ఓట్ల కోసం వస్తారా?**
**- అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే..**
**- ప్రతిపక్షాల మాయమాటలపై మంత్రి పొంగులేటి నిప్పులు**






పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) - "ఎన్నికలు రాగానే చుట్టాల్లా వస్తారు.. రంగు రంగుల కండువాలు మార్చి మాయమాటలు చెబుతారు.. పదేళ్లు అధికారంలో ఉండి పేద ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జ్ఞానం లేని ఆ 'దొర'లు, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల వైఫల్యాలను ఎండగడుతూ వ్యాఖ్యలు చేశారు.

**కత్తి ఒకరికిచ్చి.. యుద్ధం చేయమంటే కుదురుతుందా?**

"రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రిగా మీ శీనన్న మీ వారు. కత్తి ఒకరి చేతికి ఇచ్చి, యుద్ధం నన్ను చేయమంటే నేను చేయలేను. ప్రభుత్వం మనదైనప్పుడే అభివృద్ధి సాధ్యం. ఓట్ల కోసం వచ్చే రకరకాల వ్యక్తుల 'సొల్లు పురాణం' నమ్మకండి. అధికారం లేని వారికి ఓటేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది. హస్తం గుర్తును గెలిపిస్తేనే మీ సమస్యలు తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను.పదేళ్ల అన్యాయానికి చరమగీతం పాడుదాం "పదేళ్లుగా నా పేద చెల్లెమ్మలు ఇందిరమ్మ ఇళ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారు. ఆనాడు పట్టించుకోని వారు, నేడు మీ ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన బ్రిడ్జిలు, అస్తవ్యస్తమైన రోడ్లే వారి అసమర్థతకు సాక్ష్యం. సర్వే నంబర్ 727 భూ సమస్యను ఏళ్ల తరబడి ఎందుకు గాలికొదిలేశారు? మీ ఇంటి పెద్ద కొడుకుగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, సాగులో ఉన్న ప్రతి నిరుపేదకు పట్టా ఇచ్చే బాధ్యత నాది."

**మాయ మాటలకి కాలం చెల్లింది**

"రంగులు మార్చే నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. 25 ఏళ్లుగా ఎన్నికల్లేక వెనుకబడ్డ పాల్వంచకు నిధుల ప్రవాహం రావాలన్నా, ఇళ్ల పట్టాలు అందాలన్నా కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షమైన సీపీఎం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

# డబ్బు సంచులతో వచ్చే వారిని నమ్మకండి

**- పిలిస్తే పలికే వారిని గెలిపించుకోవాలి**
**- స్వార్ధ రాజకీయ నాయకుల విధానాలను తుంగలో తొక్కాలి**
**- ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడమే లక్ష్యం**
**- 56 వ డివిజన్ బిజెపి అభ్యర్థి సముద్రాలు గాయత్రి**






కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో 56 వ డివిజన్ బిజెపి అభ్యర్థి సముద్రాలు గాయత్రి డివిజన్ పరిధిలో విస్తృతంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. శుక్రవారం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ ఆశయాలను, లక్ష్యాలను, ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం... దేశ ప్రగతి కోసం... చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరికి వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబ్బు సంచులతో వచ్చేవారిని నమ్మవద్దని, అలాంటి వారి వల్ల ఎంతో ప్రమాదం ఉంటుందన్నారు. అయితే పిలిస్తే పలికే వారిని గెలిపించుకోవాలని సూచిస్తున్నారు. అయితే ఇళ్ల యజమానులకు హక్కు పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అలాంటి సమస్యను తనను కార్పొరేటర్ గా గెలిపించిన అనంతరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా అంటూ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని వివరిస్తున్నారు. తాను గత కొన్నేళ్లుగా గా కాంగ్రెస్ పార్టీలో చుడికాయన పాత్ర పోషించానని, అలాగే బిఆర్ఎస్ పార్టీలో కూడా పనిచేసే ప్రజలకు సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి పరిశీలకులు జటంగి కృష్ణ, మాట్ల వినయ్, సాయిబాబా, కుమార్,తాంద్ర కుసుమ భవాని, మాట్లా భాగ్యరాజు,గంగా, సుప్రజ, హరీష్,కళ, హేమలత,కీర్తను, బన్ను, కరీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# 57డివిజన్ పోరులో 'గులాబీ' పంజా..

**-ప్రత్యర్థుల గుండెల్లో గుబులు**
**అభివృద్ధి మా నినాదం కారు గుర్తుకే మన ఓటు**
**- వద్ది రాజు రవిచంద్ర**
**-గెలుపే దిశగా కటుకూరి సుజాత ముమ్మర ప్రచారం**
**- సుజాత గెలుపు కోరుతూ**
**జిల్లా అధ్యక్షుడు రేగా ప్రచారం**







కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం కార్పొరేషన్ మున్సిపల్ సమరంలో బిఆర్ఎస్ భారీ వ్యూహంతో ముందుకు సాగుతోంది.పట్టణ పోరులో బిఆర్ఎస్ పంజా విసురుతూ ప్రత్యర్థుల గుండెల్లో గుబులు రేపుతోంది. 57వ డివిజన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కటుకూరి సుజాత గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ అగ్రనాయకత్వం ప్రచార బరిలో దిగింది. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు స్వయంగా ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శిస్తూ.. 'కాంగ్రెస్ బాకీ కార్డు'ను రేగా కాంతారావు ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ 2,500 లు, వికలాంగుల పెన్షన్ పెంపు, రైతు భరోసా, వృద్ధాప్య పింఛన్లు వంటి హామీలను కాంగ్రెస్ ఎప్పుడు తీరుస్తుందని ఆయన నిలదీశారు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, విద్యా భరోసా కార్డులు ఏమయ్యాయని ఓటర్లను అడిగి తెలుసుకున్నారు.

**-అభివృద్ధే అస్త్రం.. గెలుపే లక్ష్యం**

గత ప్రభుత్వంలో కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా కలిగిన లబ్ధిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అభ్యర్థి భర్త నాయకులు కోంద్రా శేఖర్ ఆధ్వర్యంలో 57వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని రేగా తెలిపారు. కారు స్పీడుకు కమలం, హస్తం పార్టీలు బేజారవుతున్నాయని, గులాబీ జెండా రెపరెపలాడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సండ్రా తనయులు

- విద్యావంతురాలు స్వరూప ను గెలిపించండి
- 19 వ వార్డు అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం

కల్లూరు ఫిబ్రవరి 6 (సూర్య న్యూస్)

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 19 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఖమ్మం పాటి స్వరూప రమేష్ విజయాన్ని కాంక్షిస్తూ శాంతినగర్లో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తనయులు సండ్ర భార్గవ్, తేజ ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 వ వార్డు అభ్యర్థి ఉన్నత విద్యావంతురాలని, గతంలో గ్రామపంచాయతీ సభ్యులుగా పనిచేసిన అనుభవం ఉందని, సమస్య ఏదైనా పరిష్కరించే దిశగా ఆలోచించే స్వరూప రమేష్ ని మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి గెలిపించాలని అన్నారు. కల్లూరు అభివృద్ధిలో తమ తండ్రి సండ్ర వెంకట వీరయ్య పాత్ర ఎంతో ఉందని, కోట్లాది రూపాయల నిధులతో ప్రభుత్వ ఆసుపత్రి, నూతన బస్టాండ్, మినీ స్టేడియం నిర్మించారని కల్లూరు ని అభివృద్ధి చేశారన్నారు. అంతేకాకుండా కల్లూరు గ్రామంలో కోట్ల రూపాయల నిధులతో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మించారని అన్నారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు నిరుపేద కుటుంబాలకు వరంగా మారాయనిఅన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చులకోసం సీఎం రిలీఫ్ ఫండ్ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సత్తుపల్లి నియోజకవర్గం లో ఎక్కువ మందికి అందించారని ఈ సందర్భంగా అన్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డు లలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కల్లూరు మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేసుకునేందుకు మీరంతా సహకరించాలని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన విద్యావంతురాలైన స్వరూప రమేష్ ను గెలిపించాలని శాంతినగర్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, బి ఆర్ ఎస్ నాయకులు 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పెడకంటి రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ ఖమ్మంపాటి పుల్లారావు యంగల వెంకటేశ్వర్లు, మాతిపోగు రాము, మోదుగు రమేష్,కోటికలపూడి కళ్యాణ్ కిషోర్, శాంతినగర్ యూత్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




# సమాజమే ఆవిష్కరించబడాలి

- క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఆర్.పి.వి ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ

ఖమ్మం (సూర్య బ్యూరో):



మూర్ఖత్వపు పరిమళాలు వెదజల్లబడు తున్న ఈ కాలంలో సమాజమే ఆవిష్కరించబడాల్సిన అవసరం ఉందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్.పి.వి) ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. శుక్రవారం నిజా ంపేటలో క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ, సమాజంపై ఉద్దేశపూర్వక దాడులు జరిగిన ప్పుడు ఆ సమాజంలోని సభ్యులు ప్రతిఘటించకపోతే కాలక్రమేణా అదే సమాజం అంతమైపోతుందని హెచ్చరించారు. అందుకే రాజ్యాంగ విలు వల ఆధారంగా సమాజం మళ్లీ ఆవిష్కరించ బడాలని పిలుపునిచ్చారు. సమాజం మారాలంటే ముందుగా మన ఆలోచనలు మారాలని, మార్పు చట్టాలతో కంటే చైతన్యంతోనే వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, అసమానతలను ఖండించే స్వరం, మానవత్వాన్ని నిలబెట్టే సంకల్పం ప్రతి ఒక్కరిలో వెలిగినప్పుడే నిజమైన పరివర్తన మొదలవుతుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదని; గౌరవం, సమానత్వం, అవకాశాల సమన్వయమే



సార్థక అభివృద్ధి అని పేర్కొన్నారు.విద్య, ఆరోగ్యం, ఉపాధిఈ మూడి ంటిపై సమాజం సమానంగా నిలబడినప్పుడే ప్రజాస్వామ్యానికి ప్రాణమైన ఐక్యత బలపడుతుందని సాదిక్ అలీ అన్నారు. నిన్నటి తప్పులను సరిదిద్దుకుంటూ, నేటి బాధ్యతను స్వీకరిస్తూ, రేపటి తరాలకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. వ్యక్తి మారితే కుటుంబం, కుటుంబం మారితే గ్రామం, గ్రామం మారితే దేశంఅలా మార్పు చక్రం తిరగాలన్నారు. అందుకే 'సమాజమే ఆవిష్కరించబడాలి' అన్న సందేశాన్ని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆర్ పి వి నిజాంపేట విభాగానికి చెందిన నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నిజాంపేట అధ్యక్షులు డా. ఖిజరుల్లా, కార్యదర్శి మొహమ్మద్ అహ్మద్ (మున్నా), సలహాదారు హబీబ్, మాజీ కార్పొరేటర్ మజీద్, డా. ఫయాజ్, రజీయుద్దీన్, జహూర్, మౌలాలి, మహబూబ్, ముజఫ్ఫర్, మహబూబ్ అలీ, అబ్దుల్ నబీ, షఫీక్, ఇల్లియాస్, ఇమామ్, ఆజం తదితరులు పాల్గొన్నారు. సమాజంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించ డంలో ఆర్ పి వి పాత్ర కీలకమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని వారు ఆకాంక్షించారు.

## ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పెనుబల్లి మండలం సూరయ్య బంజర గ్రామానికి చెందిన రేగు మూడి పెద్ద వెంకటస్వామి(70) ద్విచక్ర వాహనంపై ఈనెల 2వ సత్తుపల్లిలోని బంధువుల వద్దకు వెళ్లి తిరుగు ప్రయాణంలో మండాలపాడు వద్ద రోడు పై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వరంగల్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.

## బ్యాలెట్ పేపర్స్ స్ట్రాంగ్ రూమ్ అర్మడ్ గార్డు తనిఖీ చేశారు

- అడిషనల్ డీసీపీ

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండాలోని ప్రియద ర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలోని ఏర్పా టు చేసినఏదులాపురం మునిసిపాలిటీ ఎన్నికల బ్యాలెట్ పేపర్స్ స్ట్రాంగ్ రూమ్ అర్మడ్ గార్డును అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి తనిఖీ చేశారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

# నేలకొండపల్లి టు పెనుబల్లి....

- యూరియా కోసం రైతులు
- స్పందించి అందించిన సొసైటీ సిబ్బంది



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

రైతు శ్రేయస్సు, రైతులకు సహకారం కోసమే మేమని పెనుబల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సిబ్బంది రుజువు చేశారు. నేలకొండపల్లి మండలానికి చెందిన ఇద్దరు రైతులు ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియాని పెనుబల్లి మండల కేంద్రంలోని సొసైటీలో శుక్రవారం బుక్ చేసుకున్నారు. సదరు రైతులు పెనుబల్లి గ్రామం సరైన చిరునామా తెలియక కొత్తగూడెం జిల్లాలోని పెనుబల్లి గ్రామం వెళ్లారు. ఆ పెనుబల్లి కాదని ఖమ్మం జిల్లా పెనుబల్లి చిరునామా తెలుసుకొని




సాయంత్రం ఏడు గంటలకు సొసైటీ వద్దకు చేరుకున్నారు. సొసైటీ సిబ్బంది విధి నిర్వహణ సమయం మించి కార్యాలయం మూసివేయుండడంతో రైతులు దిక్కుతోచక పక్కనే ఉన్న షాపులో ఉన్న స్థానికులను అడిగి ఫోన్ ద్వారా సొసైటీ సిబ్బందిని సంప్రదించారు. పెనుబల్లి సొసైటీ సిబ్బంది సానుకూలంగా స్పందించి రైతుల ఇబ్బందిని గ్రహించి రాత్రి సమయంలో ఆ రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. సమయం మించినా దూర ప్రాంతం నుంచి వచ్చిన రైతుల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని యూరియా బస్తాలు అందించడం పట్ల స్థానిక రైతులు, పెనుబల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సొసైటీ సిబ్బందికి కొండపల్లి మండల రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్ :పోలీస్ కమిషనర్

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఫిబ్రవరి11 తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఆయా మున్సిపాలిటీ ప్రాంతాలలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికలకు ఫిబ్రవరి 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి ఫిబ్రవరి 11 న ఎన్నికలు ముగిసే వరకు మద్యం విక్రయాలను నిలిపివేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఫిబ్రవరి 13 న జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఖమ్మం జిల్లా పరిధిలోని ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ కౌంటింగ్ సెంటర్ పరిధిలో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.

# కల్లూరు రూపురేఖలు మారుస్తా...

- మున్సిపాలిటీలో కాషాయ జండా ఎగరడం ఖాయం
- అవినీతి రహిత సమాజం కోసం బిజెపికి మద్దతు ఇవ్వండి
- పొంగులేటి సుధాకర్ రెడ్డి

**కల్లూరు ఫిబ్రవరి 6 (సూర్య న్యూస్)**

దేశం ఫస్టు, పార్టీ నెక్స్ట్ అనే నినాదంతో అవినీతి రహిత సమాజం కోసం భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని అటువంటి పార్టీకి ప్రజలు మద్దతిస్తే ప్రజలు క్షేమంగా, సుభిక్షంగా ఉంటారని కర్ణాటక, గుజరాత్, తమిళనాడు బీజేపీ పార్టీ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఎన్ఎస్పి నుండి కల్లూరు అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి 11 సంవత్సరాల పరిపాలనలో ఎన్నో సహోపేత నిర్ణయాలతో వికసిత్ భారత్ దిశగా పనిచేస్తూ,భారతదేశాన్ని ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక శక్తివంతమైన దేశంగా మార్చిన ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందని అన్నారు. గతంలో ఎన్నో ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టు రాజ్యాంగ, కుటుంబ పాలనగా మాత్రమే నిలిపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. విద్యార్థి నాయకుడిగా ఉండి ,35 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో పని పనిచేసినప్పటికీ టికెట్ ఆశిస్తే కోట్లాది రూపాయలు డబ్బులు అడిగారు అని గుర్తు చేశారు. ప్రాధాన్యత ఇవ్వని పార్టీలో విమడలేక బిజెపిలో నరేంద్ర మోడీ స్వయంగా పిలిచిన నేపథ్యంలో చేరాలని అన్నారు. 175 స్కీములతో కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రజలకు అందిస్తూ, ప్రజా శ్రేయస్సుకోసం పనిచేస్తుందని ఉన్నారు. ప్రపంచ దేశాలే గర్వించే గ్లోబల్ నాయకుడిగా మోదీ అరుదైన గౌరవం పొందారని, అటువంటి నాయకుని నాయకత్వంలో తొలిసారిగా మున్సిపాలిటీగా అవతరించి ఎన్నికలు జరుపుకుంటున్న తరుణంలో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రం నిధులు సరాసరి కల్లూరుకు చేరేలా కృషి చేస్తానని అన్నారు. కల్లూరును వికసిత్ కల్లూరుగామార్చటమే నా సంకల్పం అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 అబద్దపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోరి తెచ్చుకున్న



ప్రజలకు పదేండ్లలో బిఆర్ఎస్ విపరీతమైన అప్పులు చేసి అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ వాళ్ళని నమ్ముకంటే ప్రజలకు ప్రయోజనకరంగా ఉండదని అవి పక్కా కమర్షియల్ పార్టీలని అన్నారు. బిజెపి అభ్యర్థులను గెలిపించి కల్లూరు రూపురేఖలు మారడానికి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు, నంబూరు రామలి ంగేశ్వర రావు, రమేష్,సీతయ్య,మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు పానుగంటి కృష్ణ,నున్నా రవి,గుత్తా వెంకటేశ్వర రావు, రాఘవ రావు,ఆపది వెంకట్రావు,చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జోరు పెంచిన కూసంపూడి మాధురి మహేశ్ దంపతుల ప్రచారం.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున కూసంపూడి మాధురి, కూసంపూడి మహేశ్ దంపతులు ఎన్నికల ప్రచారంలో వార్డ్ ప్రజలకు ఓటు వేసే విధానం గురించి వివరించుకుంటూ కారు గుర్తుకే ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించగలరని వార్డు ప్రజలను విజ్ఞప్తి చేస్తూ ప్రచారంలో జోరూపించారు. కూసంపూడి మాధురి 3వ వార్డు లో భార్య భర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించినారు.గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కూసంపూడి మహేశ్ సత్తుపల్లి మున్సిపల్ చైర్పర్సన్గా పనిచేసి పట్టణ అభివృద్ధికి పలు చర్యలు చేపట్టినట్లు నాయకులు వెల్లడించారు. ఆయన పదవీకాలంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, తాగునీటి సరఫరా మెరుగుదలతో పాటు పారిశుధ్య కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొన్నారు. అప్పట్లో ప్రారంభించిన అభివృద్ధి పనులను కొనసాగిస్తూ సత్తుపల్లిని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ఎన్నికల్లో దంపతులుగా ప్రజల ముందుకు వచ్చినట్లు తెలిపారు.

## ఏంది సారు...మేము ఎలా పంటలు సాగు చేయాలి

-మిర్చి పంటలను పరిశీలించిన

-పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

దుమ్ము, దూళి...పొగ తో పంటలతో పాటు అనారోగ్యం పాలవుతున్నామని....ఏందీ సారూ...మా గోడు పట్టించుకోరా...మేము పంటలు వదులుకోవాలా... ప్రాణాలను వదిలేయాలా...మీరు చెప్పండి...అంటూ బాధిత రైతులు...పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల వద్ద వాపోయారు... వివరాలు ఇలా ఉన్నాయి... నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం వద్ద ఉన్న స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వలన తమ పంటలతో పాటు ప్రాణాలకు,నష్టం జరుగుతుందని బాధిత రైతులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ బీ.రవీందర్.ఏఈ అజయ్ లు శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిర్చి తోటలను కలియతిరిగి పంట నష్టమును పరిశీలి ంచారు. రైతులు కూలీలు వద్ద వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధ్యత రైతులు తమ గోడును వినిపించారు.దుమ్ము, ధూళితో పంటలను నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పొగ వలన అనారోగ్యం బారిన పడుతున్నామని పేర్కొన్నారు.క్యాన్సర్ శర్మ వ్యాధులు తో త్రవర



ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు.మసివలన మిర్చి వేరడానికి కూలీలు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కొత్తగా నిర్మిస్తున్న మరో ఫ్యాక్టరీ నిర్మాణమును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సేకరించిన ఈ ఈ రవీందర్ మాట్లాడుతూ... కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలు రైతుల అభిప్రాయాలను పూర్తిస్థాయి నివేదికను రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకి అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు జిడుగు శ్రీనివాసరావు, రమేష్,గిడుగు లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, అంజిబాబు,యలగాల పేరయ్య,రాంబాబు, భూషయ్య,గోవిందయ్య, రామారావు,భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో ముందున్న "నిమ్మ తోట శ్రావణి

శ్రావణిగెలుపు నల్లేరు మీద నడకే..

**వైరా సూర్య ఆర్సీ :--**




వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిమ్మ తోట శ్రావణి ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు.జిల్లా అధిష్ఠానం కుటుంబం పై వున్న నమ్మకంతో,రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు,ఉచిత బస్సు,ఉచిత విద్యుత్,రైతు రుణమాఫీ, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు,సన్నరేషన్ బియ్యం లాంటివి ఎన్నో సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ జోరుగా ప్రచారం నిర్వహించారు.నన్ను గెలిపిస్తే పెండింగ్ లో వున్న సమస్యలు,డ్రైనేజ్,విద్యుత్ తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీఇచ్చారు.నాల్గవవార్డు ప్రజలందరు తన చేతి గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని ఆమె కోరారు. ప్రచార కార్యక్రమంలో బలపరిచిన పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## ఇంకెంత కాలం...యూరియా కోసం ఇబ్బందులు

-స్మార్ట్ ఫోన్ లేని రైతులు ఏం చేయాలి

-యాఫ్ తో సంబంధం లేకుండా యూరియా పంపిణీ చేయాలి

-బోదులబండ సోసైటీ వద్ద ఉద్రిక్తత...నిలిచిన యూరియా సరఫరా

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

యూరియా కోసం ఇంకా ఎంత కాలం ఇబ్బందులు పడాలని...మా గ్రామం...మా సోసైటీ వద్ద యూరియా ను ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు తీసుకెళ్లటం ఎంత వరకు సబబు అని...మా సోసైటీ యూరియా మాకే ఇవ్వాలని రైతులు నిరసన వ్యక్తం చేశారు.మండలం లోని బోదులబండ సోసైటీ వద్ద శుక్రవారం యూరియా పంపిణీ కి చర్యలు చేపట్టారు.మొత్తం 440 యూరియా సోసైటీ లో నిల్వ ఉంది.వీటిని యాఫ్ లో నమోదు చేసుకున్న వివిధ ప్రాంతాలకు చెందిన వారికి యూరియా ఇస్తుండటంతో స్థానిక రైతులు-అగ్రహాం వ్యక్తం చేశారు.మా సోసెటీ రెతులు మాకే ఇవ్వాలని పంపిణీ కార్యక్రమంను అడ్డుకున్నాడు.నేను సొసైటీ కార్యాలయం వద్ద ఉద్రికిత పరిస్థితులు నెలకొన్నాయి.రైతులు ఆందోళనతో చేసేది లేక.. .సొసైటీ సీఈఓ జగదీష్ యూరియా పంపిణీ కార్యక్రమము నిలిపివేశారు.సొసైటీ వద్దకు పెద్ద ఎత్తున రైతులు చేరుకున్నారు. ఆందోళన తీవ్ర స్థాయికి చేరుతుండటంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలముకు చేరుకున్నారు. సొసైటీ



అధికారులు యూరియా పంపిణీ నిలిపివేయడంతో రైతులతో చర్చించి ఆందోళన విరమింప చేసేలా చేశారు.

# ప్రచారంలో దూసుకు వెళ్తున్న నల్లమోతు శైలజ..

**- రైతు వారి కుటుంబము నుండి రాజకీయంలో కొచ్చాను...**



వైరా సూర్య ఆర్ సి :--
ఈనెల 11వ తేదీన జరుగనున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్, సిపిఎం,తెలుగుదేశం పార్టీ లు బలపరిచిన సిపిఐ అభ్యర్థి గా పోటీచేస్తున్న నల్లమోతు శైలజ ప్రచారంలో ముందున్నారు. నిబద్ధత గత రాజకీయ రంగ ప్రవేశంతో తన కుటుంబం ఎన్నో ఏళ్ల నుండి పార్టీకి కట్టుబడి పని చేస్తున్న తమను వివిధ పార్టీల నాయకులు బలపరచడం చాలా సంతోషంగా ఉందని తనను గెలిపిస్తే వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆమె ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వంను నిలదీసి కావలసిన బడ్జెట్ను మంజూరు చేపించుకొని ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు వితంతు వికలాంగులు వృద్ధాప్య ఒంటరి మహిళ పెన్షన్లను మంజూరు చేపిస్తానని హామీ ఇస్తున్నా నల్లమోతు సైలజ చేస్తున్న ప్రచారంలో వార్డు ప్రజలు బ్రహ్మానందం పడుతున్నారు.సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు.కార్యక్రమంలో తెలుగుదేశం,సిపిఎం,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు .

# మున్సిపాలిటీలో ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత మాది

**- ఎమ్మెల్యే మట్టా.**

**- సత్తుపల్లి మున్సిపాలిటీలో 6, 7 వ వార్డుల్లో ఎన్నికలు ప్రచారం చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ .**





సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
సత్తుపల్లి మున్సిపాలిటీలోని 6 వ వార్డ్, తోట వెంకట్రావు వీధి, రాజ బాపయ్య హాస్పిటల్ రోడ్డు లో కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట సుజలా రాణి , 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి షేక్ షరీఫ్ ఇద్దరి గెలుపు కోసం శుక్రవారం నాడు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ వార్డులో ఇంటి, ఇంటికి స్వయంగా వెళ్లి మున్సిపల్ ఎన్నికలు ప్రచారం చేసినారు.ఈ ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి,కల్లూరు మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క ఓటు అయిన బి ఆర్ ఎస్ పార్టీకి పడితే ఆ ఓటు మురిగినట్లే అని తెలిపారు. అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని, కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని ప్రజ ఆశీస్సులు కావాలని ప్రతి ఇంటి సమస్యను, తమ సమస్యగా భావించి, ప్రజల సమస్యలు పరిష్కరించగలగే వ్యక్తులను సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 వార్డులకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులుగా నియమించడం జరిగింది అని ఎమ్మెల్యేగా పూర్తి బాధ్యత తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లతో సత్తుపల్లి మున్సిపాలిటీలో ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత మాది అని సత్తుపల్లి మున్సిపాలిటీలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీలో చేస్తాము అంతేకాకుండా అర్హులు గల పేద కుటుంబాల లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాము అని అన్నారు.

# 108 ,102 వాహనాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గ్రీన్ హెల్త్ హెచ్ ఆర్



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
తెలంగాణ గ్రీన్ హెల్త్ సర్వీస్ హెచ్ ఆర్ హెడ్ మానవ వనరుల ముఖ్య అధికారి కిరణ్ కిషోర్ ఖమ్మం జిల్లాలో ఉన్న 108, 102 అమ్మ ఒడి, 1962 పశు సంచార వాహనం, ఆఫ్ హెచ్ ఎస్ పార్థివ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల పనితీరు, ఉద్యోగుల హాజరు, పనితీరు, నెలవారీ కేసుల సంఖ్య, జిల్లాలో స్థానికంగా ఉంటున్న అధికారుల పనితీరును పరిశీలించారు. వాహనాలలో ఉన్న పరికరాలను మందులను, గడువు తేదీలను పరిశీలించారు. సకాలంలో క్షతగాత్రులను చేరుకోవాలని సూచించారు. గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. చురుకైన వేగంతో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. స్థానికంగా ఉంటున్న జిల్లా మేనేజర్ ను, ప్రోగ్రాం మేనేజర్ ను అభినందించారు. ఈ తనిఖీలో ఖమ్మం జిల్లా మేనేజర్ అవులూరి. దుర్గాప్రసాద్, మూడు జిల్లాల నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ఈ ప్రోగ్రాం లో మేనేజర్ షేక్. నజీరుద్దీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 2వ వార్డ్ అభ్యర్థి వీరపనేని రాధిక

**విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే సండ్ర ప్రచారం**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
సత్తుపల్లి మున్సిపాలిటీ లోని 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వీరపనేని రాధిక విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వార్డులోని ఓటర్లను కలుసుకొని టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వీరపనేని రాధిక ను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డు లో దామా ఉమా ప్రచారంలో ముందంజ

**-కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా**



వైరా సూర్య ఆర్సి..
ఈ నెల 11న జరగబోవు వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో లాలపురం గ్రామం నుండి 19వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న దామ ఉమా కారు గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని శుక్రవారం ప్రచారం నిర్వహించారు. టిడిపి కాంగ్రెస్ జనసేన పార్టీ బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీలో వందన నన్ను గెలిపిస్తే సమస్యలను పరిష్కరిస్తానని ప్రచారంలో హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ గతంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు అందించి నాటినుండి నేటి వరకు కూడా టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని తోటకూలీలు,ఆటో కార్మికులు,మహిళలు తన వెంట ఉండి తన గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు.అధిష్టానం తనపై నమ్మకంతో పోటీకి అవకాశం ఇచ్చారన్నారు. ఉమా గెలుపు కోసం తెలుగుదేశం కాంగ్రెస్ జనసేన నాయకులు ఆమె ప్రచారంలో పాల్గొని కారు గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది

**- ప్రజలు ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలి**

**-గ్రామ సర్పంచ్ కోలిక పొంగు ఉప్పలమ్మ**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
మండల పరిధిలోని ఆచర్లగూడెం గ్రామంలో విహెచ్ఎ న్ని సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ... విహెచ్ఎన్సీ సమావేశం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి ప్రజలకు మందులు అందించడం సంతోషకరమ న్నారు. గ్రామ ప్రజలు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగే శ్వరరావు ఏఎన్ఎమ్,ఆశ వర్కర్, గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

# 12 వార్డులో గడప గడపకు సునీత విజయం కోసంబిఆర్ ఎస్ నేతల ప్రచారం



వైరా సూర్య ఆర్సీ:--
వైరా మున్సిపాలిటీ ఇన్చార్జి రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు వైరా మున్సిపాలిటీలో సిపిఎం, సిపిఐ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత విజయం కోసం శుక్రవారం వైరా లో భారీ ర్యాలీ నిర్వహించారు గడప, గడపకి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకి ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేశారుఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి ఆర్యవైశ్య ప్రముఖులు ప్రముఖ న్యాయవాది వాసవి క్లబ్ ఇమీడియట్ ఫాస్ట్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్ మోహన్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బచ్చు మురళీకృష్ణ, ఆకుల సతీష్, వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వజినేపల్లి చక్రవర్తి బానోతు మంజుల నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు కొల్లా రాంబాబు ఆర్యవైశ్య ప్రముఖులు ముఖ్య నాయకులందరూ పాల్గొన్నారు